


## యాదగిరిగుట్ట ఈవోగా వెంకట్రావు నియామకం

**భువనగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇఓగా ఎస్. వెంకట్రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన ఉమ్మడి జిల్లాలో నల్గొండ జాయింట్ కలెక్టర్‌గా, సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 28, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఆరువాలం కష్టించారు. వాతావరణంలో మార్పుల ఫలితంగా వరి పైర్లకు తెగుళ్లు సోకాయి. నివారణకు వేల రూపాయలు ఖర్చుపెట్టి మందులను పిచికారి చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని ఎట్టకేలకు తెగుళ్లను నివారించి పంట దిగుబడి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ యాసంగి సీజన్లో అదునులోనే వరి నాట్లు వేశారు. వ్యవసాయ పనులను సకాలంలోనే ప్రారంభించినప్పటికీ వాతావరణం లో వచ్చిన మార్పు కారణంగా వరి పైర్లు తెగుళ్ల బారిన పడడంతో రైతులు నష్టపోయారు. అయినప్పటికీ ఇబ్బందులను అధిగమించి పంట దిగుబడి సాధించారు. వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికను రూపొందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలోనే ప్రారంభించారు. కానీ సూర్యాపేట జిల్లాలో పలు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుండడంతో రైతులు ఆందోళన బాట పట్టారు.

2 లో..

# అన్నదాత.. ఆగ్రహం

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ఆందోళనలు

- మధ్య దళారీలను ఆశ్రయిస్తున్న రైతులు
- కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు
- కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశాలు
- 4.07 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

రహదారులపై, కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేపట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. కేంద్రాల్లో సౌకర్యాల కొరత ఉండడంతో ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. లారీలు న వ ు య ా ని క
రాకపోవడము గన్ని బ్యాగుల కొరత తదితర సమస్యలు కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులను వెంటా డుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చే య ు క

2 లో..



# ఆగిన వాహనాలతో.. అడుగడుగునా ప్రమాదాలు

- రక్తసిక్తం అవుతున్న జాతీయ రహదారి
- వారం రోజుల్లో ఐదుగురు మృత్యువాత
- ప్రయాణం అంటే జంకుతున్న జనం

**మునగాల, ప్రభాతవార్త**

ఎన్ హెచ్ 65 నెంబర్ జాతీయ రహదారిపై ఆగిన వాహనాలతో అడుగడుగు ప్రమాదాలు జరుగుతున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే 24 కిలోమీటర్ల మేరకు మునగాల మండల పరిధిలో జాతీయ రహదారి విస్తరించి ఉన్న ప్రతి చోట నిత్యం ప్రమాదాలు జరగడంతో మండల ప్రజలు జంకుతున్నారు. ప్రమాదాలు కాస్త

# ఆత్మీయ భరోసా నిధులకు.. తప్పని నిరీక్షణ

**భువనగిరి, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీభరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పుఇస్తామని ప్రకటించింది. పథకాన్ని ఆరంభించి 4 నెలలు గడుస్తున్నప్పటికీ పైలెట్ గ్రామాల కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకే తప్ప ఇతర గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- పైలెట్ గ్రామాలకే నిధులు విడుదల
- మిగిలిన గ్రామాల్లో జాబితాలకే పరిమితమైన ఆత్మీయ భరోసా

2 లో..




## ఏంది ఈ విచిత్రం.. కుంటనే ఆర్అండ్‌బి రోడ్డా...?

- మరి గత ఆర్ అండ్ బి రోడ్డు ఎక్కడుంది..?
- మండల సర్వేయర్ రిపోర్ట్ తో ముక్కపై వేలేసుకున్న ప్రజానీకం..
- బచ్చనకుంట మాయాజాలంలో అధికారుల చేతివాటం..
- తొవ్వేకొద్ది బయట పడుతున్న అధికారుల లీలలు..
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఐబి అధికారులు ..
- జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని గ్రామస్తుల విజ్ఞప్తి

2వ పేజీలో..

**మునుగోడు, ప్రభాతవార్త**

గ్రామాలకు జీవనాధారంగా రక్షణ కవచమై కాపాడుకుంటూ వస్తున్న కుంటలు నేడు కబ్జాకోరుల దాటికి ఆహుతై అంతరించి పోతున్నాయి. ప్రకృతిలో భాగమైన చెట్లు చేమలు, వాగు వంకలను సైతం మనిషి చెరబడుతున్నాడు. దీని ఫలితంగా సాగు,

## అన్నదాత ఆగ్రహం

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నా రు. కొనుగోలులో జాప్యం చేయవద్దని వెంటనే ధాన్యాన్ని లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా స్థాయి అధికారు లు, మండల స్థాయిలో అధికారులు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. అయినప్పటికీ కొనుగోళ్లలో కొంతమేరకు జాప్యం జరుగుతుందని రైతులు, పలు పార్టీల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఆందోళన బాట పట్టారు. శనివారము నూతనకల్ మండలం చిల్లకుంట్ల గ్రామానికి చెందిన రైతులు మండల కేంద్రంలోని సూర్యాపేట, దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి నెల రోజులు గడిచిన కాంటాలు వేయడంలో పిఏసిఎస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంటాలు వేసినప్పటికీ తరలించేందుకు లారీలు అందుబాటులో లేకుండా పోయాయని ఆరోపించారు. అంతేకాకుండా తేమశాతాన్ని పరిశీలించే విషయంలో కూడా నిర్లక్ష్యంగా అధికారులు వివరిస్తున్నారని రైతులు అన్నారు. స్పందించిన అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా చివ్వెంల మండలం మోదిన్ పురంలో శనివారము రైతులు ఆందోళన చేపట్టారు. ధాన్యం కొనుగోలు చేయాలని రహదారిపై ధాన్యం పోసి నిప్పంటించి నిరసన తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం లేదని అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి మిల్లర్లతో మాట్లాడి ధాన్యాన్ని లారీల్లో తరలించి ఏర్పాటు చేశారు. ధాన్యాన్ని దళారులకు అమ్మ వద్దని అధికారులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితిని చూస్తే అందుకు భిన్నంగా ఉండడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో దళారులకు అమ్మక తప్పడం లేదు. దీంతో మద్దతు ధర కోల్పోవడంతో పాటు బోనస్ కూడా అందని పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బందిని, కూలీలను పెంచి త్వరితగతిన కాంటాలు వేసి లారీల్లో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతుల అభిప్రాయపడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. 144 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో 154 ఐకెపి కేంద్రాల్లో, 15 మెప్మా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఒకవైపు తేమ శాతం మరోవైపు గన్ని బ్యాగుల సమస్య, లారీలు సకాలంలో కేంద్రాలకు రాకపోవడం తదితర సమస్యలతో రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. అధికారులు కేంద్రాలను తనిఖీ చేసి సూచనలు చేస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోవడం అన్యాయం అంటున్నారు. తే శాతం వచ్చి బస్తాల్లో నింపి రోజుల తరబడి కేంద్రాల వద్ద ఉండటంతో మిల్లులకు తరలించిన అనంతరం అక్కడ కూడా ధాన్యాన్ని పరిశీలిస్తుండడంతో తేమ శాతము ఎక్కువగా చూపిస్తున్న నేపథ్యంలో క్వింటాకు రెండు కేజీల చొప్పున కోత విధిస్తున్నారు. మిల్లులలో దిగుమతికి ఇబ్బందులు కలగడంతో గోదాములకు తరలించే చర్యలు తీసుకుంటున్నారు. గోదాములలో దిగుమతి చేసేటప్పుడు క్వింటాకు ఎనిమిది రూపాయలు చెల్లించాలి. భారం రైతులపై పడుతుంది. అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో అధికారులు ఏప్రిల్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోలు ప్రారంభించే విధంగా ప్రణాళికను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా 4,73,739 ఎకరాలలో రైతులు వరి సాగు చేశారు. ఇందులో సన్న రకం 2,63,250 ఎకరాలకు గాను 6,58,125 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. దొడ్డు రకం 2,10,489 ఎకరాలకు గాను 5,47,271 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నట్లు అధికారులు నిర్ణయించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 4.07 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ సివిల్ సప్లై అధికారులు నిర్ణయించారు. అందుకు అనుగుణంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలోనే ప్రారంభించారు. జిల్లాలో4,73,739 ఎకరాలలో వరి సాగు చేశారు. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అందులో 4.07 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకు గాను 75 లక్షల గన్ని బ్యాగులు అవసరం. ముందుగా 25 లక్షల గన్ని బ్యాగులను కేంద్రాల ప్రారంభం నాటికి అందుబాటులో ఉంచి ఆ తర్వాత అవసరం మేరకు గన్ని బ్యాగులను కేంద్రాలకు తెప్పిస్తున్నారు. ప్రభుత్వము, అధికారులు యాసంగి ధాన్యం కొనుగోలుకు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ జాప్యం జరుగుతుండడంతో రైతులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలకు దిగుతున్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులకు రైతులు ఆందోళన చెందుతూ వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. వామపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు కూడా రైతుల పక్షాన నిలబడి ఆందోళనలు చేస్తున్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మద్దతు ప్రకటిస్తున్నారు. దేశానికి వెన్నుముకైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో పాలకులు ముందుండాలని కోరుతున్నారు.

## ఆత్మీయ భరోసా నిధులకు తప్పని నిరీక్షణలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జనవరి 21 నుంచి 24 వరకు 17 45 గ్రామపంచాయతీల్లో, 19 మున్సిపాలిటీలో ,427 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో 49222 దరఖాస్తులు అందాయి .అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 11151 ,నల్గొండ జిల్లాలో 15వేల 485 ,సూర్యాపేట జిల్లాలో 22186 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద దరఖాస్తులు లబ్ధిదారుల నుండి అధికారులకు అందాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా 10వేల 517 మంది లబ్ధిదారులను గుర్తించారు. అడ్డగూడూరు మండలంలో 419 ,ఆలేరు మండలంలో 549 ,ఆత్మకూరు మండలంలో 514, భువనగిరి మండలంలో 1028, బీబీనగర్ మండలంలో 623 ,బొమ్మలరామరం మండలంలో 374, చౌటుప్పల్ మండలంలో 1056, గుండాల మండలంలో 544, తుర్కపల్లి మండలంలో 239 ,మోటకొండూరు మండలంలో 389 ,మోత్కూరు మండలంలో 347, నారాయణపురం మండలంలో 1105 ,పోచంపల్లి మండలంలో 477, రాజపేట మండలంలో 700, రామన్నపేట మండలంలో 911, వలిగొండ మండలంలో 551 ,యాదగిరిగుట్ట మండలంలో 691 మంది చొప్పున 10,517 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అర్హులను గుర్తించారు. ఇందుకు గాను 6,31,02,000రూపాయలు రైతు కూలీలకు పంపిణీ చేయాల్సి ఉన్నట్లు అధికారుల గణాంకాల వెల్లడిస్తున్నాయి. 202324లో ఇరవై రోజులపాటు ఉపాధిహామీ పథకంద్వారా కూలీ చేసిన వారిని గుర్తించారు. ఇందులోఎలాంటి పట్టా భూములు లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప జేయనున్నారు. జనవరి 24, 25 తేదీల్లోనిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకంలో పేర్లు రాని రైతు కూలీలు తాము 20 రోజులకుపైగా ఉపాధిహామీ పనులను నిర్వహించా మని ,మాకుఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప జేయాలని అనేక మంది రైతు కూలీలు దరఖాస్తు చేసుకు న్నారు.

పైలెట్ ప్రాజెక్టు కింఎంపిక చేసిన 17 గ్రామాలో ఆత్మీయ భరోసా కింద అడ్డగూడూరు మండ్లలో 17 ,ఆలేరు మండలంలో 44 ,ఆత్మకూరు మండలంలో 22 ,భువనగిరి మండలంలో 30, బీ బీనగర్ మండలంలో 27, బొమ్మలరామ్మారం మండలంలో 4 ,చౌటుప్పల్ మండలంలో 21 ,గుండాల మండలంలో ఒకటి, తుర్కపల్లి మండలంలో ఒకటి, మోటకొండూరు మండలంలో 11 ,మోత్కూరు మండలంలో 29, నారాయణపురం మండలంలో 43 ,పోచంపల్లి మండలంలో 20 ,రాజాపేట మండలంలో 17 ,రామన్నపేట మండలంలో 15 ,వలిగొండ మండలంలో ఐదు ,యాదగిరిగుట్ట మండలంలో 28 చొప్పున జిల్లాలో మొత్తం 335 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు మంజూరి అయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు విడుదల చేయాల్సిన నిధులను లబ్దిదారుల ఖాతాలో జమ చేసేందుకు అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## ఆగిన వాహనాలతో... అడుగడుగునా ప్రమాదాలు


**(మొదటి పేజీ తరువాయి..)**

మృత్యువుకు దారి తీయడంతో రోడ్డు నిత్యం రక్తసిక్తం అవుతుంది. హైదరాబాద్ విజయవాడ వెళ్లే జాతీయ రహదారిపై మునగాల మండల కేంద్రం ఉండడంతో వందల సంఖ్యలో వాహనాలు వేసవికాలం వచ్చిందంటే ప్రమాదాలు ఎక్కువ సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణకు ఈ సమయంలోనే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే ప్రమాదాలు జరిగిన సమయంలోనే అధికారులు ఉడత భక్తిగా వాహనాల తనిఖీలు వాహనాల ను రోడ్డుపై తీయడం జరగడం తెలిసిందే. ప్రమాదాలు జరిగినప్పుడే చర్యలు తీసుకొని ఆ తర్వాత వదిలేయడం కాదు. నిత్యము ప్రయాణికులు సుఖంగా ప్రయాణం చేస్తూ గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. వేసవిలో ప్రయాణాలు చేసే వారి సంఖ్య శుభకార్యాలు ఒకవైపు వేసవి సెలవులు మరోవైపు కావడంతో ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వాహన చోదకులకు తగిన సూచనలు సలహాలు కూడా ఇవ్వాలి. ప్రధానంగా రాత్రి వేళల్లో పశువులు రహదారులపై సంచరిస్తుండడంతో అనుకోకుండా ప్రమాదాలు చోటు చోటు ఈ విషయంలో పశువుల యజమానుల విషయంలో పోలీస్ శాఖ తీవ్రంగా వ్యవహరించాల్సి ఉంటుంది.వారం రోజులుగా జాతీయ రహదారిపై ఐదుగురు మృత్యువాత పడటం జరిగింది. జాతీయ రహదారిపై పెట్రోలింగ్ వాహన సిబ్బంది హైవే సిబ్బంది ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నయని పలువురు ప్రజలు వాపోతున్నారు. రహదారిపై బ్లాక్ స్పాట్లు గుర్తించినప్పటికీ సరైన చర్యలు చేపట్టపోవటంతో ప్రమాదాలు నిత్య కృత్యం అవుతున్నాయి. మునగాల మండల పరిధిలోని బరాకత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల , మొద్దుల చెరువు , ఇందిరానగర్ మాధవరం ,కలకోవా, తాడువాయి స్టేజీల వద్ద ప్రమాదాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.కనీసం ప్రజలు రోడ్డు దాటాలన్న భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే వేసవిలో జాతీయ రహదారిపై గేదెలు రాత్రి వేళల్లో రోడ్డ పైకి రావడంతో చీకట్లో వెలుతురు కనపడక ప్రమాదాలు గురవుతున్నాయని ప్రయాణికులు తెలుపుతున్నారు. సుదూర ప్రాంతం నుండి వచ్చిన ప్రయాణికులు సైతం 24 కిలోమీటర్ల మేర లోనే మృత్యువాత పడుతున్నారు. ఒకపక్క పోలీసులు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తున్న మరొక పక్క వాహనాలు నిలిపి ఉండటం గమనార్హం. తనిఖీలు చేస్తున్నప్పటికీ వాహనాలను రహదారి పక్కనే నిలిపి ఉంచటం పోలీస్ శాఖ గుర్తించి అందుకు బాధ్యత అయిన వారిపై చర్యలు తీసుకోవాలి. జాతీయ రహదారిపై నైట్ పెట్రోలింగ్ పోలీస్ శాఖ సిబ్బంది చేస్తుంది. సదరు సమయంలో గుర్తించి వాహనాలను రహదారి పక్కన ఆపకుండా చూడాల్సిన అవసరం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో ఈ వేసవిలో మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటికైనా పోలీసు అధికారులు హైవే సిబ్బంది సరైన చర్యలు చేపట్టి ప్రమాదాలు అరికట్టేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఏంది ఈ విచిత్రం.. కుంటనే ఆర్అండ్బి రోడ్డా...?

**(మొదటి పేజీ తరువాయి..)**

తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి కబ్జాదారులకు అండగా నిలుస్తూ రికార్డులను ట్యాంపరింగ్ చేయడమే కాకుండా ఐబి రికార్డులో నమోదైన కుంటలను మాయం చేసి లేని ఆర్ అండ్ బి రోడ్డును సృష్టించడంలో అధికారులు పడ్డ శ్రమ అంతా ఇంతా కాకపోయే... ఏంది ఈ విచిత్రం అనుకుంటున్నారా.. అవునండీ నిజమే..ఇది నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామంలో కాకతీయుల యుగం నాటి నుండి బచ్చన్న కుంట ఊరుకు ఆనుకుని ఉండేది. దీని ప్రక్కనే ఆర్ అండ్ బి రోడ్డు కలదు. వర్షాకాలం లో బచ్చన్నకుంట తో పాటు 281,282,283 సర్వే నెంబర్లలో నీటి నిల్వ ఉండి ఏకకాలం




పంటకు వినియోగంగా ఉంటుందని రెవిన్యూ రికార్డులో నమోదయింది. కాలం మారే కొద్ది భూములకు రెక్కలు వచ్చాయి.. ఇంతటితో మనుషులకు స్వార్థ బుద్ధి పెరిగి కుంట పై కాలయముల కండ్లు పడి కనుమరుగు చేశారు. అంతటితో ఆగకుండా రెవిన్ రికార్డులను ట్యాంపరింగ్ చేశారు. ఇప్పుడు ఏకంగా బచ్చన్నకుంటనే ఆర్ అండ్ బి రోడ్డుగా చిత్రీకరించారు..గ్రామంలోని బచ్చన్న కుంట అక్రమంగా ఆక్రమణకు గురైందని గ్రామ రైతులు గత రెండు నెలల క్రితం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ అధికారికి, మండల తహసీల్దార్ కి ఫిర్యాదు చేయగా గత నెల 7వ తేదీన మండల ఐబీ ఏఈఈ, రెవెన్యూ అధికారుల సమక్షంలో మండల సర్వేయర్ గ్రామ నక్ష, పహనీల సహాయంతో ప్రదేశంపై ఉన్న హద్దురాళ్ళను గుర్తించారని వాటి ఆధారంగా కొలతలు చేసి హద్దురాళ్ళను నిర్ణయించారని మండల తహసీల్దార్ ఎం నరేందర్ లేఖ నెంబర్ బి/213/2025 ద్వారా తెలిపారు. గ్రామ నక్ష యందు ఇట్టి బచ్చన్న కుంట "హద్ది రాస్తా"(ఆర్ అండ్ బి రోడ్డు) లో ఉన్నట్లు లోకేషన్ మ్యాప్ తో పాటు బచ్చన్న కుంట భూమిని ఎవరు ఆక్రమించలేదని..? ఎటువంటి నిర్మాణం కట్టడం లేదని..? మండల సర్వేయర్ ఇచ్చిన రిపోర్ట్ తో గ్రామ ప్రజానీకం ముక్కుపై వేలేసుకున్నారు. బచ్చన్న కుంటనే ఆర్ అండ్ బి రోడ్డు అయితే మరి గతంలో ఆర్ అండ్ బి రోడ్డు ఎక్కడ ఉందని ..?ఎవరు కబ్జా చేశారని..? గ్రామస్తులు వాపోతున్నారు. బచ్చన్న కుంటలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు వేస్తుంటే ఐబి అధికారులు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. సర్వేయర్ నివేదికలో బచ్చన్న కుంట విస్తీర్ణం చూపకుండా,హద్దులు తెలపకుండా ఆర్ అండ్ బి రోడ్డు లోనే బచ్చన్న కుంట ఉందని లొకేషన్ మ్యాప్ లో ఎలా చూపిస్తారని మండల సర్వేయర్ పై గ్రామస్తులు మండిపడుతున్నారు. కబ్జాదారులు రాజకీయ పలుకుబడి ఉపయోగించి అధికారులకు డబ్బులను ఏరా వేయడం వల్లనే ఉన్నాయి లేనట్టుగా లేనివి ఉన్నట్టుగా అధికారులు తప్పుడు నివేదికలను సృష్టించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంతా జరుగుతున్న ఐబి అధికారులు మాత్రం మాకేం పట్టనట్లుగా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. బచ్చన్న కుంట మాయాజాలంలో మండల రెవెన్యూ, ఐబి అధికారుల చేతివాటం ఉందని రైతులు బలంగా ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి తప్పుడు నివేదికల సృష్టించిన అధికారులపై చర్యలు చేపట్టాలని బచ్చన్నకుంటకు పూర్వ వైభవం తీసుకురావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలు సత్వర పరిష్కారం

ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి.

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 27** భూభారతి చట్టంపై అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి కోరారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా ఆదివారం ఆయన నిడమనూరు మండలం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న ధరణి ఫోటోలు వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరగడమే కాకుండా గ్రామస్తుల మధ్య భూములకు సంబంధించిన గట్ల పంచాయతీలు, ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ఎలాంటి నియమ నిబంధన లేకుండా ధరణి అవినీతికి అక్రమాలకు అవకాశం ఇచ్చిందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టు చుట్టూ తిరిగి అలిసి పోయారున్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ధరణి నిలిపివేసి కొత్త చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలో మేధావులు, అడ్వకేట్లు, ప్రజా ప్రతినిధులు అందరితో సమాలోచన చేసి, చర్చించి భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. భూపాల్ చట్టంలో





ఎన్నో సవరణలు చేసి చివరకు చట్టాన్ని తేవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ సవరణ చేస్తామని తెలిపారు. ధరణిలో ఎదుర్కొన్న సమస్యలు అన్నింటిని పరిష్కరించే భూభారతి వంటి మంచి చట్టంపై ప్రతి గ్రామంలో రైతులుకు అవగాహన కల్పించేందుకు ఆహ్వాన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాము అవగాహన సదస్సులో పాల్గొంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది భూభారత చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని పారదర్శకంగా పనిచేయాలని, ప్రతి గ్రామానికి వెళ్లి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అవగాహనలు భాగంగా ఇప్పటివరకు 30 బండిరాల్లో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేసామని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారి వస్తారని వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సి న బాధ్యత తహల్దారుపై ఉందని అన్నారు. అలాగే నిడమనూరు మండలంలో సర్వేయర్ల కొరత ఉందని దీన్ని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భూభారతి చట్టంలోని8,13,16 విభాగాల ప్రకారం లైసెన్సు సర్వేయర్లను నియమించనుందని తెలిపారు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తాసిల్దార్ కృష్ణయ్య భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, యువ నాయకులు వల్లబ్ రెడ్డి, రాహుల్ రెడ్డి, మే రెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నం చిన్న వీరయ్య, విజయ్ కుమార్ గౌడ్, మంజుల శ్రీనివాస్, శివ మారయ్య, మట్టా రెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి బొల్లం బాలయ్య మెరుగు మధు, సతీష్, మైసయ్య, చరక శ్రీను, రామలింగయ్య ఆర్ ఐ రాజిరెడ్డి, సందీప్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత: ఎంపీ రఘువీర్

***హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:***

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం సాయంత్రం హాలియాలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం హాలియా బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటి పవిత్ర గ్రంథమని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. దేశంలో అశాంతి నెలకొనేందుకు ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశమంతా ఒకటై పాక్ దాడులను తిప్పికొట్టేందుకు ప్రభుత్వాలకు



సహకరించాలని కోరారు. అనంతరం ఉగ్రదాడి మృతులకు సంతాపంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేశ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి , రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, కర్నాటి లింగారెడ్డి ,భగవాన్ నాయక్, కుందూరు వెంకట్ రెడ్డి, కాకునూరు నారాయణ, వెంపటి శ్రీనివాస్, చింతల చంద్ర రెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, ప్రసాద్ నాయక్ ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కేసిఆరే కావాలంటున్నారు : మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 27:** ఎక్కడికి వెళ్లినా ఎవరిని కదిలించిన కేసీఆర్ ఏ కావాలంటున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, అన్నారు. ఆదివారం హాలియాలో బిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కేసీఆర్ పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఆనాడు కెసిఆర్ పిడికెడు మందితో కలిసి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఎన్ని ఆటుపోట్లు అవమానాలు ఎదురైన ఎదురోడి పోరాటం సాధించారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం అన్నారు. అనంతరం సాగర్ నియోజకవర్గం నుంచి సుమారు 200 వాహనాలతో భారీ ర్యాలీతో



వరంగల్ సభకు తరలి వెళ్లారు. అంతకుముందు హాలియా బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగా నాగయ్య, జటావత్ రవి నాయక్, ఎడవల్లి మహేందర్రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నల్గొండ సుధాకర్, వర వెంకటరెడ్డి, సురభి రాంబాబు, ఉర్లకొండ వెంకటయ్య, పొదిలి శీను, బొమ్మిశెట్టి ఆంజ నేయులు, పగడోజు సైదాచారి, నాగరాజు, రాములు, చాపల వెంకన్న, ఇగ్బాల్, రావులపాటి ఎల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గురువుల బోధనతోనే గౌరవ జీవితం

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్27** నిడమనూరు మండల కేంద్రమైన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోని నేటి సమాజంలో గౌరవప్రద ము గా జీవిస్తున్నామని అన్నారు. ఆదివారం నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు 20062007 పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఉపాధ్యాయు ల ను శాలువాలతో మెమెంటో లతో సత్కరించారు గురువులు బోధించిన చిన్ననాటి విషయాలను విద్యాబుద్ధులను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందగట్ల రఘు డైరెక్టర్ బత్తుల సూరయ్య, సంతోష్, బాలాజీ, విజయ్ కుమార్ రెడ్డి,. విద్యార్థులు సంకూరి వెంకట్ నారాయణ, సతీష్, సందీప్, సరిత, శంకర్, పరిమళ, నాగమ్మ, మాధవి, రాధా, అను ప్రసాద్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

సుమారు70వేలరూపాయలనష్టం



**నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త** నేరేడుచర్లలో ఆదివారం ప్రమాదవశాత్తు గడ్డివాము పూర్తిగా దగ్ధమై సుమారు 70 వేల రూపాయల నష్టం వాటిల్లిన సంఘటన జరిగింది, స్థానిక మున్సిపాలిటీలో పరిధిలో ఎస్సార్ ఫ్రైడ్ పంక్షన్ హాల్ సమీపంలో సింగు మోహన్ రావు కు సంబంధించిన ఐదు ఏకరాల గడ్డిని కట్టలు కట్టి వాముగా వేశాడు. ఆదివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తున గడ్డి వాము నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలను అదుపు చేసే సరికి గడ్డి మొత్తం దగ్ధమైంది. సుమారు రూ. 70వేల విలువగల గడ్డి దగ్ధమై నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు

# జాతీయ రహదారిపై లారీని వెనుక నుండి ఢీకొన్న కారు

మహిళ మృతి





**మునగాల ఏప్రిల్ 27 ప్రభాతవార్త** న అర్ధరాత్రి 65వ నెంబర్ జాతీయ రహదారిపై లారీని వెనక నుండి కారు ఢీకొన్న సంఘటనలో మహిళ మృతి చెందగా, మరొక వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండల పరిధిలోని పాత గుడిబండ గ్రామానికి చెందిన పానుగండ్ల జ్యోతి, ప్రస్తుతం కోదాడలో నివాసం ఉంటూ శనివారం తనకు బంధువైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా గుడిపాడు గ్రామానికి చెందిన గాది. నరేందర్ రెడ్డితో కలిసి కారులో ఇరువురు హైదరాబాదు వెళ్లి తిరిగి కోదాడ వస్తుండగా అర్ధరాత్రి సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మునగాల గ్రామ శివారు వద్దకు రాగా రోడ్డు వెంట ధాన్యం లోడుతో నిలిపి ఉన్న లారీని వెనుక నుండి డి కొట్టడంతో పానుగండ్ల జ్యోతి(49) అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనలో గాది. నరేందర్ రెడ్డి కి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామనిఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు . స్థానికుల సహాయంతో లారీ కింద ఇరుక్కున్న కారుని బయటికి తీసి మృతదేహాన్ని శవ పంచానామా నిమిత్తం కోదాడ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# కరాటే లో అంతర్జాతీయంగా బంగారు పథకాలు సాధించిన చిన్నారులు

*<u>పెద్దవూర ఏప్రిల్ 27 ప్రభాతవార్త</u>*



ఊటీ తమిళనాడు నందు నిర్వహించిన 15వ బ్రేవ్ ఫైటర్స్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 లో నల్గొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన సుదీక్ష కటాస్ విభాగంలో మరియు కుమితే విభాగంలో 2 బంగారు పతకాలు మరియుపాతనబోయిన విహాస్ దుర్గ అండర్ 9 ఇయర్స్ కటాస్ మరియు కుమితే విభాగంలో 2 బంగారు పతకాలు సాధించారు. చిన్నప్పటి నుండి ఇరువురు క్రీడలలో చురుగ్గా రాణిస్తూ పాల్గొన్న ప్రతి అంతర్జాతీయ పోటీలలో బంగారు పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం అని పలువురు కొనియాడారు .

# చలో వరంగల్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



మునగాల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకల సందర్భంగావరంగల్ జిల్లాలోని ఎలకతుర్తి నందు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఊరు రా ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్లో ,కార్లల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఉదయం బయలుదేరారు. మండల కేంద్రంలో చలో వరంగల్ కు వెళ్లే ఆర్టీసీ బస్సులను స్థానిక మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి పిఎసిఎస్ చైర్మన్ తొగరు సీతారాములు,మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ లు పార్టీ జెండా ఊపి వాహనాలని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిందని అన్నారు. తొలుత అన్ని గ్రామాల్లో తెలంగాణ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో జనం తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం. కృష్ణ, నాగిరెడ్డి, లక్యా నాయక్,,ఎల్ పి రామయ్య, చీకటి. శ్రీను, వేట శివాజీ, నరసింహారావు, నాగబాబు, దొంగరి శ్రీను, గురుమూర్తి, అంజి, రాజేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం... పూర్వ విద్యార్థుల సామాజిక కార్యక్రమంలో పాల్గొనాలి





అనంతగిరి ఏప్రిల్ 27 ప్రభాత వార్త:

పూర్వ విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షి ంచారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఉత్సాహభారతంగా సాగింది. ఈ కార్యక్రమంలో 42 మంది విద్యార్థిని విద్యార్థులు కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు సమ్మేళనంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 38 సంవత్సరాల తర్వాత చిన్ననాటి ఘటనలు ఆనాటి తీపి గుర్తులను పంచుకున్నారు. వారి కుటుంబాల గురించి వివరాలను పంచుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు చిన్ననాటి స్నేహితులతో ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనంద క్షణాలను పంచుకున్నారు. ఆనాటి మధుర క్షణాలను పంచుకుంటూ తమ కష్టసుఖాలను వివరించుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత కుటుంబ అవసరాల రీత్యా ఎక్కడకు వెళ్లి ఎన్ని సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రెగ్యులర్గా నిర్వహించుకోవడంతోపాటు అన్ని కుటుంబాల రెగ్యులర్ గా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఇకనుంచి ఈ బ్యాచ్ అంతా ఒక కుటుంబంలో ఉండాలని ఎవరికి కష్టాల నష్టాలు ఎదురైన అంత కలిసికట్టుగా గమ్యాలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షి ంచారు. అంతకుముందు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులలో కోటేశ్వరరావు, బండ్ల సత్యనారాయణ, మాధవరావు, కె.వి ప్రకాశం వివిధ కారణాలతో మరణించారు. వారికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అదేవిధంగా వారి సహా విద్యార్థులు 8 మంది మరియు కాశ్మీర్ ప్రమాదంలో మరణించిన వారికి కూడా సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సట్టు నాగేశ్వరరావు, గురుమూర్తి, జయప్రద, వీరారెడ్డి, పుల్లయ్య, విద్యార్థులు అనసూయ, మస్తాన్, కొండయ్య, పావని, సాదే. కోటేశ్వరావు, పీవీ. నారాయణ, మదన్మోహన్, ఎం. శ్రీనివాసరావు, మజీద్, బాబు, కే .శ్రీను, శ్రీ పోతుల. లింగయ్య , పూర్ణ చందర్రావు, కాటేపల్లి .శ్రీనివాసు, చంద్రకళ,

## చలో వరంగల్ సభకు భారీగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



అనంతగిరి ఏప్రిల్ 27 ప్రభాత వార్త:

మండలం లోని బొజ్జ గూడెం తండా గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లోని ఎల్కతుర్తి జరిగే బీఆర్ఎస్ రజోత్సవ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు.ఆదివారం ఉదయమే నాయకులు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.మండల కేంద్రం చేరుకొని కోటగిరి మండల బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్ సారధ్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య రవి ఆధ్వర్యంలో జెండా ఊపి చలో వరంగల్ యాత్ర ప్రారంభించారు.ప్రారంభించారు.వరంగల్ వెళ్ళిన వారిలో మాజీ సర్పంచ్ గుగులోతు పంతులు,ధారావత్ రామకృష్ణ,సైదులు, లచ్య,గొప్య,రవి,భరద్వాజ్, గుగులోతు సైదులు,మోతిలాల్,శ్రీను, తులసిరామ్, సుబ్బారావు, లింగా,వెంకన్న,చిన్న,( శీను ఉన్నారు.

## వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

నడిగూడెంలో ఎలుగూరి వెంకన్న యువసేన ఆధ్వర్యంలో ఆదివారం వేసవి వాలీబాల్ క్రీడా శిబిరాన్ని ప్రారంభించారు. వెంకన్న కుమారుడు కానిస్టేబుల్ కిరణ్ వాలీబాల్ క్రీడాకారులకు మూడు వాలీ బాల్స్ బహూకరించారు.ఫిజికల్ డైరెక్టర్ గుండు శ్రీధర్ వాలీబాల్ అందజేశారు. క్రీడా శిబిరాన్ని నిర్వహించేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు , ఎలుగూరి సతీష్, తెలుగురి నాగరాజు, రియాజ్, ఇంతియాజ్, మేకల వీరయ్య, ఉపేందర్, గోపాల చారి, శ్రీకాంత్, షకీల్, అజయ్, గోపి, హరీష్, శ్రీను, ఆకాష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

202526 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను ఆదివారము నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 57 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరిండెండెంట్ వీర శేఖర్ తెలిపారు. అదేవిధంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు గాను 20 మంది హాజరు కావలసి ఉండగా 9 మంది హాజరైనట్లు తెలిపారు. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషెంటుకు ఆర్థిక చేయూత



కోదాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎండి. ఇషాద్ తండ్రి ఎండి. యాకూబ్ పట్టణంలో ముస్లిం బజార్లో రిక్షా తొక్కుతూ కుటుంబం గడుపుతున్నాడు. అతనికి క్యాన్సర్ వ్యాధి రావడం వలన రిక్షా తొక్కడం ఆగిపోవడం, కుటుంబం గడవడం భారంగా , ఇబ్బందిగా ఉన్న పరిస్థితిని తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు అతనికి ఆదివారం 15000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబం అనారోగ్య పరిస్థితుల్లో ఆపదలో ఉన్నప్పుడు ఆర్థిక చేయూత అందించి ఆదుకున్న ఉపాధ్యాయుల దాతృత్వాన్ని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ స్ఫూర్తిదాయకమని అభినందించినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, షేక్. ఖాజా మియా, బడుగుల సైదులు, వినకొల్లు శ్రీనివాసరావు, ఎండి.ముక్తార్ ఆర్థిక చేయూత అందించారు.




## రజతోత్సవ సభకు తరలిన జనం



నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

వరంగల్లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు మండలం నుంచి భారీగా జనం తరలి వెళ్లారు. ఆయా గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో గ్రామ శాఖల నాయకులు పార్టీ జెండాలను ఎగరవేశారు. గ్రామ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. సభకు స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాలలో వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, బోనగిరి ఉపేందర్, వెంకటేశ్వర్లు, వీర గోవిందు, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి కలగని మోక్షం

నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపురం గ్రామానికి వెళ్లే కిలోమీటర్ దూరం రహదారి అధ్వానంగా తయారైంది. గుంతలు పడి కంకర తేలి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఏళ్ల తరబడి బీటీ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజల అవస్థలు తప్పడం లేదు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు, యువకులు, పలు పార్టీల నాయకులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అధికారుల స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న



మునగాల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల. శ్రీలత రెడ్డి అన్నారు.మండలపరిధిలోని ముకుందాపురంగ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, జల్ల జనార్దన్ రావు పుట్టినరోజు సందర్భంగా, ఆశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు, అనాథలకు, ఆదివారం పండ్లు,స్వీట్లు పంపిణీ చేసి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అనాథలను ఆదుకునే దిశగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఆశ్రమానికి తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి. విజయమ్మ,ఎలమంచిలి శ్రీనివాసరావు, వంగాల పిచ్చయ్య, ఓరుగంటి పురుషోత్తం, మల్లెబోయిన. వెంకటేష్ బాబు, నాగేంద్ర చారి, డి లక్ష్మి, శోభ, ఉడత విశ్వనాథం, ఎల్లేశ్వరావు, భాగ్యరాజు, యాదా కిరణ్, నల్ల నాగేశ్వరరావు, గజ్జ రామ్మూర్తి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య

బీబీనగర్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):

పహల్గామ్ ఈనెల 22న ఉగ్రవాదులు చేసిన దాడి ఇరికిపందల చర్య అని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఉరుమిళ్ళ భాను ఇంటి వద్ద బూత్ కమిటీ అధ్యక్షులు కురుమిళ్ళ భాస్కర్ గౌడ్, జల్లి అభిలాష్, బర్మా గణేష్ ఆధ్వర్యంలో జరిగిన మన్ కీ బాత్, వక్ఫ్ సదరన్ జాన్ జాగరన్ అభియాన్ కార్యశాల కన్వీనర్ రాసాల శేఖర్ దొంతి రెడ్డి జగన్మోహన్ రెడ్డి కాసుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి నెల చివరి ఆదివారం తన మనసులోని భావాలను రేడియో కార్యక్రమం మన్ కి బాత్ ద్వారా ప్రజలతో ప్రధాని నరేంద్ర మోడీ పంచుకుంటూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి అసలాది రామచందర్,



మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మండలాధ్యక్షుడు నీలం లక్ష్మణ్, మండల యువమోర్చా అధ్యక్షుడు వంశీ గౌడ్, ఉపాధ్యక్షుడు కోటి ప్రదీప్ గౌడ్, కడెం సాయి ప్రసాద్, కురుమిళ్ళ భాను, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జైనపల్లి బూత్ అధ్యక్షుడు బ్రహ్మచారి మురళి, బిజెపి పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల పండుగ మేడే ను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

:ప్రపంచ కార్మిక దినోత్సవం, కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి పట్టణంలోని సివిల్ సప్లై గోదాముల ఆవరణలో హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా అమెరికా దేశంలోని చికాగో నగరంలో పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేసి వేలాదిమంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్నదే మేడే పండుగ అని తెలిపారు. నేటి కేంద్ర ప్రభుత్వం ఆరోజు కార్మిక వర్గం చేసిన ప్రాణ త్యాగాలు, పోరాటాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను అమలు చేయకుండా, కనీస వేతనాలు చెల్లించకుండా కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేస్తున్నాయని, అనేక రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెట్టి చాకిరి



చేయించుకుంటున్నాయని కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో ఏర్పడిన మేడేను కార్మిక వర్గం కుల మత ప్రాంతాలకు అతీతంగా పండుగలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, రామకృష్ణారెడ్డి, ఎల్లయ్య, నరసయ్య, వెంకటేశం, కోటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

భువనగిరి మండలంలోని తుక్కాపురం, గౌస్ నగర్ గ్రామాల్లో ఏఐసిసి, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో మనువాద సంస్కృతిని పెంపొందించేందుకు బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని, భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను విస్మరిస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మాజీ వైస్ ఎంపిపి మోదేపు



శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, తుక్కపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్, గౌస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడసంధుల కృష్ణ, మండల నాయకులు పాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో ప్రజల దాహార్తి తీర్చేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి ఫౌండేషన్



సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఇటీవల పలుమార్లు మరమ్మతులకు రావడంతో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటర్ ప్లాంట్ దాత ఎల్లంల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సంజీవ రెడ్డి స్పందించి లక్ష రూపాయల విలువైన సామాగ్రిని ఇవ్వడంతో మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికులు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ఉగ్గే నరేష్, ఎలిమినేటి మురళీకృష్ణ, నోముల కృష్ణమూర్తి, గుండేగాని కిరణ్, లోడి రాజు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు,కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మృతుడు మజ్జిగ నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, కొండపల్లి అబ్బ సాయిలు, బొంబాయి నరసయ్య, కోరే అయిలాలం, మజ్జిగ నరేష్, కోరి శీను, ఎండి హైమద్, యాస మహేందర్ రెడ్డి,గడ్డం సతీష్ గౌడ్, పంజాల రాజు, లోడి ప్రదీప్, మజ్జిగ మల్లయ్య, నాతి భిక్షపతి తదరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



వరంగల్ లో జరిగే బహిరంగ సభ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు గులాబీ జెండాల తోరణాలు, చలో వరంగల్ వాల్ పోస్టర్లను ఏర్పాటు చేశారు. మాజీ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 08:30 గంటల నుండి మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు ముందుగా గులాబీ జెండాలను ఆవిష్కరించి మండల నాయకులు, అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చలో వరంగల్ సభకు తరలి వెళ్లారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ముందుగా జెండా ఎగురవేయడంతో రజతోత్సవ సంబరాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస కవితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, నాతి స్వామి, మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, ప్రతి కంఠం చంతన్ రాజు, ఎలగందుల విజయ్, ఎండి హైమద్, యాస మహేందర్, గడ్డం సతీష్, కూరెళ్ళ వినయ్, గట్టు విశాల్ తదరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో ప్రజల దాహార్తి తీర్చేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఇటీవల పలుమార్లు మరమ్మతులకు రావడంతో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటర్ ప్లాంట్ దాత ఎల్లంల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సంజీవ రెడ్డి స్పందించి లక్ష రూపాయల విలువైన సామాగ్రిని ఇవ్వడంతో మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికులు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ఉగ్గే నరేష్, ఎలిమినేటి మురళీకృష్ణ, నోముల కృష్ణమూర్తి, గుండేగాని కిరణ్, లోడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

మోతె.. ఏప్రిల్ 27 ప్రభాత వార్త.

.మండలం లోని సర్వారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ తెచ్చింది....మళ్ళీ వచ్చేదీ బిఆర్ఎస్ పార్టీనే

## రజతోత్సవ వేడుకలకు తరలిన గులాబి దళం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27



ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు, నాయకులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ. సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన పార్టీ. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ గారు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను సంరక్షించింది మన పార్టీ. పదేండ్ల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేము. ఈ అభివృద్ధిని ఊహించలేము.బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండా. గులాబీ జెండా పుట్టినరోజును రాష్ట్రమంతా ఘనంగా జరుపుకుంటుంది. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మాది ఎప్పుడూ ప్రజల పక్షమే. అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించాం. 200 రూపాయల పెన్షన్ 2000 చేసింది బీఆర్ఎస్ పార్టీ. ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి అందించింది బీఆర్ఎస్ పార్టీ. రైతులకు రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను అందించింది బీఆర్ఎస్ పార్టీ. ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించింది బీఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉన్నాం. రుణమాఫీ ఎప్పుడు చేస్తావు, 15,000 రైతుబంధు ఎప్పుడు ఇస్తావు అని కాంగ్రెస్ పై పోరాటం చేస్తూనే ఉన్నాం. మహిళలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదు. 4,000 పెన్షన్ అసలే లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది.ఈరోజు జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.కేసీఆర్ గారి మాటలు విందామనే ఆసక్తితో ఉన్నారు.ఈరోజు వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణను చూసి జడుసుకున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఫేక్ ప్రచారాలకు ఒడిగట్టాయి.సభపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈరోజు లక్షలాది మందితో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభతో తెలంగాణలో ఈ రెండు జాతీయ పార్టీలు భూస్థాపితం కావడం ఖాయం.ఈ సభ తప్పకుండా విజయవంతం అవుతుంది. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేకపోతోంది.మరోసారి బీఆర్ఎస్ కార్యకర్తలకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానని అన్నారు.ఎవరు అవునన్నా కాదన్నా వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. అనంతరం నాయకులు కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు బయలుదేరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల , గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

మండలంలోని మాండ్ర,చిన్నతుమ్మలగూడెం కక్కిరేణి శివారులో గల అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించబడుతున్న సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఆలయ వ్యవస్థాపకులు శ్రీ మహాలక్ష్మి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ.దంపతులు కోరారు.

## అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో స్వయంభువుగా కొలువై ఉన్న శ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి పంచామృతాభిషేకములు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు.అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆదివారం అమావాస్య కావడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకోడానికి బారులు తీరారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పహల్గాం అమరులకు నివాళులు,



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో మతం పిచ్చి పట్టిన ఉగ్రమూకల దాడులలో ప్రాణాలు కోల్పోయి అమరులైన వారందరికీ నార్కట్‌పల్లి మండల, పట్టణ,యువజన,మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు.బాధిత కుటుంబాలకు సంగీభావం తెలిపారు.ఉగ్రమూకల దాడులను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రాణాలు కోల్పోయిన వారికి జోహార్లు పలికారు.పిరికిపందల చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని నాయకులు అన్నారు.ఏ మతం అయినా ఇతర మతాలను గౌరవించాలని బోధించింది కానీ వారిని ద్వేషించమనలేదని, మతాలకు పుట్టిన వాళ్ళలా కాకుండా మానవత్వానికి పుట్టిన మనుషుల్లా ప్రవర్తించాలని కోరారు.ఇక మీదటయినా మతంపై గాని, జాతిపై గాని దాడులు జరిపితే జాతి మొత్తం ఏకమవుతుందని అన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అన్ని శాఖల నాయకులు , ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్న ప్రసాద వితరణ



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద నిత్యం భక్తులకు సేవలందిస్తున్న శ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్య వైశ్య నిత్యాన్నదానం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం వారు ప్రతి నెల నిర్వహించే విధంగా ఆదివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి చలువ పందిళ్ళు వేసి త్రాగు నీరు, కడుపునిండా అన్న కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా అందరికీ ఏర్పాటు చేశారు.భక్తులు ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలను కూడా అందించే అవకాశం ట్రస్ట్ వారు కల్పించారు.దాతలు తమ ఉదార దాతృత్వంతో కార్యక్రమానికి తోడ్పాటు అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో రంగ శేఖర్, మీల సోమవయ్య,సిబ్బంది,దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమహోత్సవాన్ని మే 15 వ తేదీన నిర్వహించ తలపెట్టిన సప్తమ వార్షికోత్సవం కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి విజయవంతం చేయాలని పంచాంగ కర్త బేతోజు సత్యనారాయణ సిద్ధాంతి కోరారు.ఆదివారం నార్కెట్పల్లి మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గోడ పత్రికను పంచాంగ రచయిత బేతోజు సత్యనారాయణ సిద్ధాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ కాలజ్ఞాన ప్రదాత పవిత్రమైన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపకులు పెండోట సోమయ్య, నాయకులు జెరిపోతుల భరత్, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, వేముల నరసింహ, బాణాల భాస్కర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ శ్రీనివాసాచారి, ఆర్థిక కార్యదర్శి గడువు సత్యనారాయణ,అర్చకులు ఉత్తరపల్లి అనంత చార్యులు, పగిడిమర్రి వెంకటాచారి, పర్వత నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# హరహర శంభో అంటూ మార్మోగిన మూగుండ్ల క్షేత్రం

అమావాస్య సందర్భంగా జనసంద్రంగా మారిన చెర్వుగట్టు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 27

ఆదివారం అమావాస్య , వేసవి సెలవులు అన్ని కలిసి రావడంతో అసలే అమావాస్య అంటేనే జనసంద్రంగా ఉండే తెలంగాణా శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అసంఖ్యాక భక్తజన సందోహంగా చెర్వుగట్టు గుట్ట ఆలయ పరిసరాలు నిండిపోయాయి.శనివారం నుండే భక్తులు కదిలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది.ఆదివారం తెల్లవారు జామునుండే స్వామి వారిని దర్శించుకోడానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.తెల్లవారుఝామునే స్వామి వారి పంచామృతాభిషేకము, మహామండపంలో సామూహిక అభిషేకములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.చెర్వుగట్టులో అమావాసన సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంవల్ల సమస్త రుగ్మతలనుండి విముక్తి కలుగుతుందని భక్తుల నమ్మిక.సాయంకాలం స్వామి వారి లక్ష పుష్పార్చన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు అక్కడే నిద్ర చేస్తారు.కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి, జిల్లా నలుమూలలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ అధికారులు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సందర్భంగా నకిరేకల్ పట్టణ కేంద్రంలో**
**పార్టీ జెండా ఆవిష్కరణ.......!!**
**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య....!!**



**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 27** ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేటితో 25వ వసంతంలో అడుగు పెడుతున్నది, ఈరోజు మన పార్టీ పుట్టినరోజు, బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ, సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన పార్టీ, చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ గారు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను సంరక్షించింది మన పార్టీ, పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించ లేము. ఈ అభివృద్ధిని ఊహించలేముబీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండా,గులాబీ జెండా పుట్టినరోజును రాష్ట్రమంతా ఘనంగా జరుపు కుంటుంది, అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మాది ఎప్పుడూ ప్రజల పక్షమే అధికారం లో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించాం,200 రూపాయల పెన్షన్ 2000 చేసింది బీఆర్ఎస్ పార్టీ,ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి అందించింది బీఆర్ఎస్ పార్టీ, రైతులకు రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను అందించింది బీఆర్ఎస్ పార్టీ, ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించింది బీఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉన్నాం రుణమాఫీ ఎప్పుడు చేస్తావు, 15,000 రైతుబంధు ఎప్పుడు ఇస్తావు అని కాంగ్రెస్ పై పోరాటం చేస్తూనే ఉన్నాం, మహిళలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదు, 4,000 పెన్షన్ అసలే లేదు, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది, ఈరోజు జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు, కేసీఆర్ గారి మాటలు విందామనే ఆసక్తితో ఉన్నారు, ఈరోజు వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణను చూసి, జడుసుకున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఫేక్ ప్రచారాలకు ఒడిగట్టాయి, సభపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం,ఈరోజు లక్షలాది మందితో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభతో తెలంగాణలో ఈ రెండు జాతీయ పార్టీలు భూస్థాపితం కావడం ఖాయం,ఈ సభ తప్పకుండా విజయవంతం అవుతుంది అన్నారు,అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ గారు ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేకపోతోంది.మరోసారి బీఆర్ఎస్ కార్యకర్తలకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను,ఎవరు అవునన్నా కాదన్నా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో, నడిపించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని చిరుమర్తి లింగయ్య అన్నారు. మాజీ మున్సిపాలిటీ రాచకొండ శ్రీనివాస్, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, విజయ్, వార్డు కౌన్సిలర్లు నాయకులు, పెద్ద మొత్తంలో వరంగల్ కి బయలుదేరారు.

# రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు త్రిబుల్ ఆర్

**పోలీస్ కళాబృందంతో రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించిన**
**కేతేపల్లి ఎస్సై శివతేజ.....!!**
**ముఖ్య అతిథిగా శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి....!!**



ప్రభాతవార్త పల్లి కేతేపల్లి ఏప్రిల్ 27 నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ వల్ల చాలామంది గాయపడుతూ మరణిస్తున్నారు, అందుకు గాను ఎస్పీ ఆదేశాల మేరకు జ్యోతి ఫంక్షన్ హాల్ పోలీస్ కళాబృందంతో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించిన కేతపల్లి ఎస్సై శివతేజ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ త్రిబుల్ ఆర్ ఎస్పీ ఉత్తర్వుల ఆదేశాల అనుసారం రోడ్డు సేఫ్టీ గురించి పోలీస్ బృందం చే నిర్వహించబడిన రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి, మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్న పిల్లలకు బండ్లు ఇవ్వకూడదు. తాగి డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదు, మత్తు పదార్థాలు సేవించరాదు, చీకటి గూడెం నుండి కేతేపల్లి వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి కావాలని కోరుకుంటున్నారు, ఇనుపాముల లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కావాలని అంటున్నారు, దీనికి ఏడుగురు సభ్యులు కమిటీ వేశారు, కమిటీ సభ్యులు చందా రామ్మూర్తి, బీరం జాన్ రెడ్డి, మట్టి సల్మోన్, అలుగుబెల్లి కేశవరెడ్డి, శివాలయ కమిటీ గుడి చైర్మన్ జేజయ్య, పిల్లలమర్రి రమేష్, ఆవుల నిర్మల, విజయ రాణి ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఫ్లవర్ బ్రిడ్జి కావాలని కమిటీ సభ్యులు కోరుచున్నారు, కేతేపల్లి గ్రామ విపిఓనాయిని శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ మైకేల్ రాజు, జమిందార్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రాంబాబు నరేందర్ సాయి కృష్ణ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్త కు ప్రత్యేక గుర్తింపు

**మాజీ సీఎల్పీ నేత ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి**
**కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తలకు గుర్తింపు**
**ప్రతి కార్యకర్తను ఎమ్మెల్యే స్థాయికి తీసుకెళ్తా.**



**హాలియా ప్రభాతవార్త ఏప్రిల్ 27** కష్టపడే ప్రతి కార్యకర్త తన గుండెల్లో ఉంటాడని పార్టీకి చేసిన కృషి ఎప్పటికీ మరువమని మాజీ సీఎల్పీ నేత ఏఐసీసీ సభ్యుడు కుందూరు జానారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ను ఆదివారం హాలియాలో ఆల్ ఇండియా బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా శంకర్ నాయక్ పార్టీకి ఎనలేని కృషి చేశారని శంకర్ నాయక్ లాంటి వాళ్లను పదుల సంఖ్యలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.నేటి యువత నీతివంతమైన పాలనకు శ్రీకారం చుట్టాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం సమపాలన కు కొదవలేదని అన్నారు.నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిది అన్నారు.శంకర్ నాయక్ లాంటి నాయకులే ఇందుకు నిదర్శనం అన్నారు.ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించాలని సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కుల రాజకీయాలకు తావు లేదని కుల రాజకీయాలతో సంఘంలో ఏమి సాధించలేరని పలికారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నాయకుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ తమకు గుర్తింపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ కుందూరు జానారెడ్డి గారిని ఎన్నటికీ మరువలేనని అన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని ఇందుకు తానే ఆదర్శనమన్నారు.అనంతరం శంకర్ నాయక్ ను కుందూరు జానారెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలిండియా బంజారా సంఘం ఆధ్వర్యంలో శంకర్ నాయక్ ను భారీ గజమాలతో సత్కరించారు.ఆల్ ఇండియా బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బంజారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు భగవాన్ నాయక్ కోశాధికారి సక్రు నాయక్ కర్నాటి లింగారెడ్డి,కొండేటి మల్లయ్య, గోపగాని మాధవి , మేరెడ్డి వెంకట్ రాహుల్,కుందూరు వెంకట్ రెడ్డి,కాల్ సాని చంద్రశేఖర్, కృష్ణా నాయక్,నరేందర్ రెడ్డి,చంద్రా రెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్, పాండు నాయక్,సర్దార్ నాయక్, ముని నాయక్ ఆయా మండలాలకు చెందిన ఆల్ ఇండియా బంజారా సంఘం నాయకులు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## నకరేకల్ లో సంఘీభావం తెలియజేసిన మైనార్టీ సోదరులు క్యాండిల్ మార్చ్

*ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 27*



జమీయత్ ఉలమా ఏ హింద్ నకిరేకల్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఫహీమ్,కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో కార్యదర్శి నవీద్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని అన్ని మసీదుల నుండి మైనార్టీ సోదరులు భారీగా తరలివచ్చి క్యాండిల్ మార్చ్ నిర్వహించి సంఘీభావం తెలపడం జరిగింది, పహల్ గామ్ లో పాకిస్తాన్ టెర్రరిస్టులు సృష్టించిన నరమేధం ను ఖండిస్తూ మృతి చెందిన కుటుంబాలకు నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి జమీయత్ ఉలమా ఏ హింద్ అధ్యక్షులు మస్జిద్ఏకౌసర్ ఇమామ్, అక్బర్ మోలానా ఆయేషా ఇమామ్, ముఫ్తీ అబ్బర్,, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మైనార్టీ యువకులు, మత పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం తెలియజేశారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 27:*



మండలకేంద్రం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావము జరిగి 25 వసంతాలు నిండిన సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా జరిపారు అనంతరం వరంగల్ లో జరుగుతున్న బహిరంగ సభకు భారీ ఎత్తున వాహనాలతో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు....పల్లె పల్లెనా గుబాళించిన గులాబీ జెండాలే..ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ పయనమే..తెలంగాణ అంతటా ఇంటి పండుగ సంబరాలు.. కనీవినీ ఎరగని రీతిలో కదులుతున్న గులాబీ దళాలు..25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకనికి వందనాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ గజ్జలశ్రీనివాస్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బోల్లేపల్లి రమణారాజు మాజీ ఎంపీపీ సలహాదారు అల్లి పెద్దిరాజు మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ మాజీ ఎంపీటీసీ కొర్ర దేవ్ పల్లె నరేష్ అనుముల జీవన్ వల్లపు యల్లయ్య శ్రీనివాసచారి పసుపులేటి లింగయ్య బొల్లిగొర్లకాశయ్యజానపటి వెంకటయ్య ఇస్రం పెద్ద చంద్రయ్య శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టెన్షన్ వద్దు పెన్షన్ కావాలి




### ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్

**నల్గొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త** ఉద్యోగం తో పాటు సామాజిక బాధ్యత పట్ల సైతం కమిట్మెంట్ ఉన్న వ్యక్తి మాచన రఘునందన్ ఈ ఏడాది నల్గొండ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ గా..విధులు చేపట్టిన ఈ అధికారి.. ఉద్యోగం చేస్తూనే.. ఉద్యోగుల సమస్యల పై జాతీయ స్థాయిలో గళం విప్పు తున్నారు. ఉద్యోగుల కు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు కోసం దేశ రాజధాని లో జాతీయ సమావేశాల్లో హిందీ , ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడిగల మాచన రఘునందన్ కు జాతీయ స్థాయిలో భాద్యత దక్కింది. న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం..కదం తొక్కుతున్న ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్) మాచన రఘునందన్ ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది...ఈ సందర్భంగా "మాచన" వార్త కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ..లో.. భాగస్వామ్య పింఛను పథకం, ఉద్యోగుల పాలిట ఓ టెన్షన్ స్కీమ్ అన్నారు..ఉద్యోగులు సి పి ఎస్ ను ఎందుకు వద్దు అను కుంటున్నారో..ఆయన మాటల్లోనే.. సీ పీ ఎస్ అని క్లుప్తంగా పిలుకుచుకున్నా.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అని అర్థం అయ్యేలా చెప్పినా , భాగస్వామ్య పింఛను పథకం ను, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నది మాత్రం సెప్టెంబర్ 1 2004 నుంచి. పంద్రాగస్టు, అక్టోబరు 2 వ తేదీ వీటిని అందరూ గుర్తు పెట్టుకుంటారు.ఆయా రోజుల విశిష్టత అది. అలాగే .. సెప్టెంబర్ 1,కూడా ఉద్యోగులను మరవ వ్వకుండా చేసింది. తమకు ఇక ప్రభుత్వ పెన్షన్ యోగం పోయిందన్న వ్యధ మిగిల్చింది.అయ్యా..మా మొర దయ చేసి ఆలకించరా.?! మేము సి పి ఎస్ వల్ల ఆర్థిక అన్యాయానికి గురవుతున్నా౦. వినండి అని ఖైరతాబాద్ లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ లో ఓ మేధో మథనం వంటి సమావేశాన్ని నిర్వహించాము. మా.. భాధ, వ్యధ ను అర్థం చేసుకోండి సార్ అంటూ వినమ్రంగా విన్న వించడం జరిగింది. సీ పీ ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల జీవితాల్లో ఆనందం నింపండి ప్రభో.. అంటూ వేడుకున్నాం. అన్నీ తెలిసిన అంతర్యామి కి తెలియని విషయం ఒకటి ఉంటుందా..సీ పీ ఎస్ కోసం ఉద్యోగం తో పాటు ఉద్యమం చేసి, చేసి ఇక అంతిమంగా సామాజిక మాధ్యమం ద్వారా విన్నపాలను..కేంద్ర, రాష్ట్ర పాలకులకు సోషల్ మీడియా సాయం తో..సాధ్యమైనన్ని ట్వీట్లు ఉద్యమ స్ఫూర్తి తో పెట్టడం ద్వారా మరో మారు పాలకులకు "సీ పీ ఎస్ రద్ధ్ కరో" అని నినాదం చేరేలా ప్రయత్నం చేస్తున్నా౦. పాత పెన్షన్ పద్దతి పునరుద్దరణ అనేది ప్రతీ ఉద్యోగి హృదయ ఘోష. భాగస్వామ్య పింఛను పథకం , న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం మే నెల లో ఉత్తర ప్రదేశ్ వారణాసి లో జాతీయ స్థాయి సమావేశం నిర్వహించి,ఆ తదుపరి కొత్త డిల్లి లో ప్రధాని తో సమావేశం జరగనుంది

---

# తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష
# పార్టీ కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దు

### ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి
### పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది
### రానున్న అసెంబ్లీ ఎన్నికలలో
### బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
### జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని, పార్టీ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పార్టీ రజతోత్సవ సందర్భంగా మండలంలోని కొండ భీమనపల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని, నిరుత్సాహానికి గురి కావొద్దని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు బిఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని చెప్పారు. బిఆర్ఎస్ హాయంలో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఏర్పడిన టిఆర్ఎస్ అనంతరం బిఆర్ఎస్ గా అవతరించిందన్నారు. 15 నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం, కుట్రలు బయట పడ్డాయి అన్నారు. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోటి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. రజోత్సవ సభకు పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

---

# వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్




**కట్టంగూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే నని కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ నియోజకవర్గం లోని కట్టంగూర్ మండలం నుంచి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకలకు వెళ్లే వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం బలరామ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని బలరామ్ విమర్శిం చారు. కట్టంగూర్ మండలం నుంచి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో భారీగా టీఆర్ఎస్ తరలివెళ్లయన్నారు. వరంగల్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చా రన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో టిఆర్ఎస్ జండాలను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం బస్సులలో బయలు దేరి వరంగల్ సభకు వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, దాసరి సంజయ్, నోముల వెంకటేశ్వర్లు, వడ్డే ఏసీ సైదిరెడ్డి,మంగదుడ్ల వెంకన్న,గుండగోని రాములు,చౌగోని జనార్ధన్ గౌడ్, అంతటి శ్రీను,రెడ్డిపల్లి మనోహర్, రాచకొండ యాదయ్య గౌడ్, వల్లపు రమేష్ యాదవ్, పోగుల సాయికుమార్ లతో పాటు ఆ గ్రామాల మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు తరలి వెళ్లారు.

---

## వరంగల్ సభకు వెళ్లిన ప్రసన్నరాజ్ వర్గం సభ్యులు

**కట్టంగూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన టిఆర్ఎస్ రజితోత్సవ సభకు మండలంలోని టీఆర్ఎస్ కు చెందిన డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ వర్గం నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. సభకు వెళ్ళిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు, కట్టంగూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, పందెన పల్లి మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి లతోపాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



---

# నల్లగొండ వార్త

## ప్రశాంతంగా ముగిసిన మోడల్ ప్రవేశ పరీక్షలు...


*చింతపల్లి ఏప్రిల్ 27 ప్రభాత వార్త :*



తెలంగాణ మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు విద్యార్థులు మొగ్గుచూపడం లేదు.!!ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షకు మొత్తం 50 మంది దరఖాస్తు లు చేసుకోగ కేవలం 25మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరైనారు.మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగయని ఎంఈఓ నీరుడు అంజయ్య తెలిపారు.స్థానిక మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశానికి 47 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 24 మంది పరీక్ష రాశానన్నారు.8వ తరగతి ప్రవేశానికి 3 దరఖాస్తు చేసుకోగా ఒక్కరు మాత్రమే పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.. 25మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు.త్వరలోనే ఫలితాలు వెలుబడుతాయన్నారు. ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల భర్తీ జరుగుతుందన్నారు. ఆయన వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అముల్ జమాల్ అస్రా ,చీఫ్ సూపర్డెంట్ సురేందర్,వున్నారు...

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్రపై సినిమా

*కట్టంగూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రపై సినిమాను రూపొందిస్తున్నట్లు ఆ మూవీ ఆర్గనైజర్ బాలసాని హరీష్ గౌడ్ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం వారు కట్టంగూరు మండల కేంద్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బహుజన వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 361 ఏళ్ల క్రితమే గోల్కొండ కోటపై జెండాను ఎగురవేశారన్నారు. రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు పాపన్నగౌడ్ అని, దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడన్నారు. పూర్వపు వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యా న్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అంతర్జాతీయ ఖ్యాతి గాంచారని, ఆయన ప్రజల కోసం చేసిన పోరాటాలు, చేపట్టిన నిర్మాణాలు, జాతిని జాగృతం చేసిన విధానంపై ఈ సినిమాను రూపొందించనున్నట్టు వెల్లడించారు. ఈ చిత్రాన్ని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల అభిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించారు.

# ఎద్దుల బండలాగు ప్రదర్శన పోటీలు

మఠంపల్లి ఏప్రిల్ 27 (ప్రభాతవార్త).

మండల కేంద్రంలోని శుభవార్త చర్చి తిరునాళ్ల సందర్భంగా మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల స్థాయి ఎద్దుల బండలాగు బల ప్రదర్శన పోటీలు శనివారం అర్ధరాత్రి వరకు రసవత్తరంగా సాగాయి నాలుగు పండ్ల విభాగంలో జరిగిన ఈ పోటీలలో తెలుగు రాష్ట్రాల నుండి 20 జతల ఎద్దులు పోటీలలో పాల్గొన్నాయి మొదటి స్థానంలో గుడిబండ శ్రీనివాస్ రెడ్డి కొల్లివర్ల గ్రామం గుంటూరు జిల్లా రెండవ స్థానంలో గాదే అభిషేక్ రెడ్డి సుమన్ రెడ్డి మఠంపల్లి గ్రామం సూర్యాపేట జిల్లా మూడో స్థానంలో అక్కినేని శాన్వి చౌదరిమల్లవల్లి గ్రామం కృష్ణాజిల్లా నాలుగో స్థానంలో పేరుమాళ్ల సంజయ్ కుమార్



గడిగరేవుల గ్రామం గడివేముల మండలం ఐదవ స్థానంలో రేవటి నవీన్ కుమార్ చౌదరి తక్కెళ్ళపాడు గ్రామం, గుంటూరు జిల్లా ఆరవ స్థానంలో దర్శి సాత్విక్, జస్వంత్ సింహ తుల్లపాడు గ్రామం ఎన్టీఆర్ జిల్లా ఏడో స్థానంలో మండలపు లాషికా రెడ్డి, జస్వంత్ రెడ్డి విన పాలెం పల్నాడు జిల్లా ఎనిమిదవ స్థానంలో మనోజ్ చౌదరి రావిపాడు పల్నాడు జిల్లా 9వ స్థానంలో వెన్న భద్రారెడ్డి రఘునాథపాలెం



మఠంపల్లి మండలం సూర్యపేట జిల్లా పదవ స్థానంలో బత్తుల శ్రీనివాసరావు నవలూరు గుంటూరు జిల్లా ఎద్దులు మొదటి పది స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నాయి మూడు లక్షల విలువచేసే బహుమతులను నిర్వాహకులు ఎద్దుల యజమానులకు అందజేశారు ఆదివారం ఆరుపండ్ల విభాగంలో పోటీలు జరుగుతున్నట్లు ఎద్దుల పందాల నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమాల్లో గాదే జయభారత్ రెడ్డి ఆ దూరి కిషోర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మనోజ్ రెడ్డి చిన్నపరెడ్డి పవన్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రదాడి నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘం ర్యాలీ

కోదాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

కులమతాలకతీతంగా 140 కోట్ల మంది భారతీయులు ఏకత్రాటిపై నిలబడి పాకిస్తాన్ ఉగ్రవాద కిరాతక చర్యలను ఖండించాలని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పిలుపునిచ్చారు. పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలైన వాసవి క్లబ్ అవోపా సభ్యులతో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ భారతదేశ పై కుట్రపూరిత దాడులు నిర్వహించినంతమాత్రాన భారత్ బెదిరేది లేదని, ఉగ్రవాద చర్యలను, కుట్రలను దిప్పిగొడతామన్నారు భారత్ పై నిర్వహించే కుట్రపూరిత దాడులతో తానే నష్టపోతుంది తప్ప దాయాది దేశం సాధించేదేమీ లేదన్నారు. భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా భారత్ పై జరిగే కుట్రలను ఖండించాలన్నారు. భారతదేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఏ విధానానికైనా పార్టీలతో సంబంధం లేకుండా తాము మద్దతిస్తామన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి



వెంకటేశ్వరరావు, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి వందిరి సత్యనారాయణ, సంఘ నాయకులు పైడిమరి సత్యబాబు, ఒరుగంటి ప్రభాకర్ ,గారిని శ్రీధర్, పైడిమర్రి వెంకటనారాయణ, చలా ప్రకాష్ రావు, ఇరుకుల్ల చెన్నకేశవరావు ఇమ్మడి రమేష్, యాద సుధాకర్, రాయపూడి వెంకటనారాయణ, ఒరుగంటి కిట్టు, యాద రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, జనార్ధన్, బెలిదే భరత్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర ,వాసవి క్లబ్ బాధ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# తీవ్రవాదం తో దేశ ఉనికికే ప్రమాదం



హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

దేశంలో తీవ్రవాదం, మతోన్మాదం దేశ ఉనికికే ప్రమాదకరంగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లా వుల రాములు, పట్టణ కార్య దర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కాశ్మీర్ లోని పహెల్ గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెంది న వారికి పట్టణం లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదు లు చేసిన దాడి యావత్ దేశంపై చేసిన దాడిగా భావిస్తున్నామ న్నారు. ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామ ని ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని కోరారు. ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయంతో న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తు లో ఇటువంటి దాడులు జరగ కుండా కట్టుదిట్టమైన ఇంట లిజెన్సీ, భద్రతా ఏర్పాట్ల చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నాయకులు జక్కుల రమేష్ మామిడి వెంకయ్య, యల్లా వుల రమేష్, జడ వెంకన్న, మీసాల గాంధీ, జక్కుల రమణ, బందారు మహేష్, జక్కుల అ ఖిల్ పాల్గొన్నారు.



## వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో ఆదివారం అమావా స్య సందర్భంగా 300 మందికి అన్న ప్రసాద వితరణ (అన్నదానం) పట్టణం లో స్థానిక దాతల సహకారం తో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జెడ్ సి రామ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కరలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటే శ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటే శ్వర్లు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షు రాలు పోలి శెట్టి రూప్సీ రాణి, కార్య దర్శి త్రిపురశెట్టి ప్రవళిక హరీష్, పోలి శెట్టి వెంకటేశ్వర్లు, దాస నాగేశ్వ రావు, కనమర్లపూడి మురళి, గెల్ల కొండలరా వు మాధవ్, సతీష్, శ్రీనివాసరావు స్వామి గోపి, గుడిపాటి ప్రవీణ్, దోర్నా ల దయాకర్ ఆత్మూరి ఆంజనేయులు చిరంజీవి, నాని దుర్గాప్రసాద్,రాములు చలవాది ఆదినారాయణ, రాజేశ్వరి చల్లా నిత్యశ్రీ, అరుణ, భూపతి వరలక్ష్మి ్మ, చేపూరి పావని, సోమిశెట్టి స్రవంతి, మణి, అపర్ణ మోనిక తదిత రులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్27, ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్స వ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి వెళ్లారు. మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపారని చెప్పారు . సభకు తరలిన వారిలో గుజ్జుల సుజాత అంజిరెడ్డి,కామిశెట్టి వెంకటేశ్వర్లు,బాల సైదులు, అన్నెం కొండారెడ్డి,షేక్ అలీ,మాడుగుల పరుశురాం,ఉస్తేల చిన్న లింగారెడ్డి,సామల మట్టారెడ్డి ,ఉస్తేల గురువారెడ్డి, మిర్యాల శ్రీనివాస్, తేళ్ల నగేష్ ,నంది రెడ్డి సైదిరెడ్డి ,కొప్పుల రాంరెడ్డి,తేనె ధనయ్య, శ్రీనివాస్ రెడ్డి ,కందుల సుధీర్ రెడ్డి, కనుకుంట్ల సతీష్, మద్దుల లింగరాజు, సురేందర్ రెడ్డి , మద్దుల కృష్ణ దేవదానం ఉన్నారు.

## అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలి

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:



పనిగంటల హక్కుల కోసం పోరాడి తమ హక్కులను సాధించుకున్న మే1 న కార్మికుల దినోత్స వాన్ని మండలంలోని అన్నిగ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని సిపిఎంపార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు ఆదివారం గోపాలపురంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావే శంలో మాట్లాడారు. రక్తం చిందించి సాధించిన హక్కులను కాపాడుకోవ టానికి అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మండలంలోని అన్ని గ్రామాలలో మే డే ని నిర్వహిం చాలని కూడళ్లలో జెండాలు ఆవిష్కరించి ,ర్యాలీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, నెట్టే వెంకటే శ్వర్లు, చందాల బిక్షం, బండి గోపి, మీగడ రాములు,అన్నపునేని మాధవ రావు, కాలవ వెంకటేశ్వర్లు ,అనంతుల వెంకటనారాయణ, కోటేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ప్రపంచ కార్మికుల దినోత్స వం మే 1న జరిగే మేడే దినోత్స వాన్ని విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లం కొండ గురవయ్యగౌడ్ అన్నారు. ఆదివారం ఐఎన్‌టియుసి అనుబం ధ కార్మిక సంఘాలు మేడే దినోత్స వం విజయవంతం కోసం కార్మిక సంఘాల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి ఏర్పాట్లు చేశారు. కార్మికుల హక్కుల రోజు మేడే కార్యక్రమంలో ప్రతి ఒక కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండలఅధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కంటి,పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవం



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

ఉద్యమపార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కొట్లాడిన పార్టీ బిఆర్ఎస్ 25 వసంతాల వరంగల్ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ తున్నట్లు పలువురు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు అన్నారు. ఆదివారం 5వ వార్డు పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ సభకు 10లక్షల మంది బిఆర్ఎస్ సైనికులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో కాబోయే సిఎం కెసిఆరే అన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు దొడ్డా నర్సింహారావు,నగేష్ రాథోడ్, కెఎల్ఎన్. రెడ్డి, ములకలపల్లి రాంబాబు,పచ్చిపాల ఉపేందర్,కోల శ్రీనివాస్‌గౌడ్,గొట్టి రాము,సాయి, శీలం వెంకీ,మద్దం వీరస్వామి,పిట్టల వీరబాబు,అనుభాయి, గుడి వెంకటమ్మ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి అవగాహన సదస్సు

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని స్వర్ణవేదిక ఏసి ఫంక్షన్ హాల్‌నందు ఉదయం 9గం.లకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగు తుందని తహసిల్దార్ నాగార్జునరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఆర్డీవో వి.శ్రీనివాసులు, సంబంధిత అ ధికారులు హాజరవుతారని, మండలంలోని రైతులు,రైతు సంఘాల ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్లఏప్రిల్ 27 ప్రభాతవార్త

గడ్డి పల్లి33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోగల 11 కెవి ఫతేపురం ఫీడర్ కింద గల చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఈనెల 28న సోమవారం ఉదయం 7.00 గంటల నుండి 11 .00గంటల వరకు ఫతేపురం ఫీడర్ పరిధిలోగల గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారుల సహకరించాలని నేరేడుచర్ల ఇన్ చార్జి ట్రాన్స్ కో ఏఈ వందిరీ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసిం హస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ

# భూభారతితో తీరనున్న భూసమస్యలు

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి



*.మాడుగులపల్లి, ఏప్రిల్ 27ప్రభాత వార్త*

సాగులో ఉన్న ప్రతి రైతుకు భూమిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు . ఆదివారం మాడుగుల పల్లి మండలం లో భూభారతి చట్టం( భూమి హక్కుల చట్టం 2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్. జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి తో కలిసి అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న భూ సమస్యలన్నింటిని గమనించి ధరణిని పక్కనపెట్టి, ధరణిస్తానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు.ధరణిలో అనేక లోటుపాట్లు ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావాలన్న ఉద్దేశంతో పలువురు మేధావులు, రైతులు, రైతు సంఘాలు అందరితో చర్చించి ముందుగా కొన్ని మండలాలను పైలట్ మండలాలుగా తీసుకున్నదని, అందులో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, ఉండేవని ,అయితె అన్ని రకాల భూ సమస్యలు ఉన్నందున తిరుమల గిరిసాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు మండలం గా తీసుకున్నట్లు తెలిపారు. సాగులో ఉన్న రైతుకి, కబ్జాలో ఉన్న వారికి పట్టా ఇవ్వాలన్న ఉద్దేశంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు అన్ని రకాల మేలు కలిగిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, భూముల వివరాలన్నింటినీ భూ భారతి లో ఆన్లైన్లో ఉంచే వ్యవస్థ ఉందని తెలిపారు. వై వాటా వివాదాలలో భాగంగా చుట్టూ పక్కల ఉన్న భూములన్నింటిని సర్వే చేసే అవకాశం భూ భారతిలో ఉందని ,అలాగే సంవత్సరంలో రికార్డులను సవరణ చేసే అవకాశం సైతం భూ భారతి కల్పిస్తుందని, ధరణిలో అప్పీల్ వ్యవస్థకు అవకాశం లేకుండెదని, అంతేకాక అనుభవ దారుకి ప్రాధాన్యత లేదని, భూభారతిలో కిందిస్థాయిలో న్యాయం జరగకపోతే పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని ,అంతేకాక భూ భారతి చట్టంలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్ తదితర వాటికి భూ భారతి చట్టంలో రైతు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన 30 రోజులలో మ్యుటిషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. రికార్డులను సరి చేసె అధికారంఆర్డీవో కు ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రెవెన్యూ గ్రామ పరిధిలో భూముల వివరాలన్నింటినీ రైతులందరికీ కనిపించే విధంగా ప్రదర్శించడం జరుగుతుందని, వీటి ద్వారా ఏవైనా సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ప్రదర్శన ద్వారా భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపిడీఓ తిరుమల స్వామి, ఎ ఓ శివరాం, ఎ పి ఎం చంద్ర శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేణుక, వివిధ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు టీ పి సి సి రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు, పుల్లెం ల నర్సింహా, జి పి ఆర్, కాంగ్రెస్ నాయకులు చింత కాయల సతీష్, చిట్యాల యల్లయ్య, కళ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షో రూమ్స్ ఏర్పాటుతో యువతకు ఉపాధి

## మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపల్ కేంద్రంతో పాటు శివారు ప్రాంతాల్లో కార్లు, బైక్స్, కోత మిషన్ల రిపేర్ సెంటర్లతో పాటు అన్ని రకాల వాహన షోరూమ్స్ ఏర్పాటుతో ఈ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తోందని మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణం లోని హనుమాన్ పేట సమీపంలో రాయల్ ఎన్ ఫీల్డ్(ప్రో రైడర్స్) షో రూమ్ లో శనివారం రాత్రి రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీకి చెందిన లండన్ రెడ్, రియో వైట్ 350 సీసీ కలిగిన నూతన వాహనాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అందిస్తున్న షోరూమ్స్ ఏర్పాటును, నిర్వహణ తీరును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వాహన వినియోగదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షి తంగా గమ్యానికి చేరుకోవాలని కోరారు. రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రో రైడర్స్ బ్రాంచ్ యజమాన్యం మహమ్మద్



సలీం అమీన్, అడుసుమల్లి తేజ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇక్కడి రాయల్ ఎన్ ఫీల్డ్ షో రూంలో 10 మంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రో రైడర్స్ బ్రాంచ్ ఆపరేషన్ హెడ్ సయ్యద్ ఫయాజ్, సేల్స్ మేనేజర్ శివప్రసాద్ ఉన్నారు.

# మిర్యాలగూడ వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 27ప్రభాత వార్త*



మండలంలోని, పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 20042005 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తిరిగి 20 సంవత్సరాల తరువాత వారు చదువుకున్న పాఠశాలలో కలసుకొని, వారి వారి, తీపి చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయ పలకరింపు లతో, వారికి విద్య నెర్పిన గురువులను సన్మానించుకున్నట్లు తెలిపారు.

## చౌటుప్పల్‌లో అకాల వర్షాలకు అపార నష్టం

*చౌటుప్పల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో ఆదివారం ఉదయం కురిసిన అకాల వర్షానికి అపార నష్టం సంభవించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను విక్రయించుకునేందుకు మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన తరుణంలో వరుణుడి తాకిడికి రైతులు బలయ్యారు. మార్కెట్ యార్డులో సరిపడ తార్పాల్స్ లేకపోవడం, రైతులు శనివారం ఆరబోసిన ధాన్యంను కుప్ప చేయకుండా వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం వచ్చే సరికే వర్షం కురియడంతో రేకుల షెడ్ పైనుంచి వచ్చిన వర్షపు నీటితో వరదలుగా మారి ఒంపులో ఆరబోయిస వరి ధాన్యం కొట్టుకపోయింది. అకాల వర్షాలకు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన సుమారు 20 బస్తాల ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోయిందని చిన్నకొండూరుకు చెందిన పలువురు రైతులు తెలిపారు. అదే విధంగా వలిగొండ రోడ్డులో ఓ తాటిచెట్టుపై పిడుగు పడి దగ్ధమైంది. తడిసిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# సంక్షేమ పథకాల అమలుపై విస్తృత ప్రచారం కల్పించాలి

*కాంగ్రెస్ మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాహితమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కొరకు పాటు అందిస్తున్న ప్రజా పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు. ఆదివారం చిలుకూరి బాలు నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారెంటీ అమలు తో పాటు రైతు రుణమాఫీ, కింటాకు 500 రూపాయల బోనస్, గృహలక్ష్మి అమలు, ప్రభుత్వ చౌక ధరల దుకాణాలద్వారా సన్న బియ్యం పంపిణీ, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు. అందులో భాగంగానే మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చేపట్టిన పలు కార్యక్రమాలపై పాటల రూపంలో ప్రముఖ గాయని మంగ్లీ ఆధ్వర్యంలో వచ్చే నెల నాలుగున" సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ " కార్యక్రమాన్ని నిర్వహించనున్న ట్లు తెలిపారు. దానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొది ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ఆలగడప గిరి, యాదగిరి, రవినాయక్, జావేద్ వార్డు ఇన్చార్జిలు పాతూరి ప్రసాద్, చల్లా వెంకన్న , అబ్దుల్లా, సోమ గాని శీను, ఉబ్బపల్లి కాశయ్య, ఆరిఫ్, ఆంగోతు చక్రి నాయక్, నాగరాజు, సామాజిక మాధ్యమం కన్వీనర్ పాతూరి శరత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజార్, పట్టణ అధ్యక్షులు పర్వేజ్ ఖాన్,సతీష్, బలరామకృష్ణ గౌడ్ తదితరులున్నారు.



# రజతోత్సవ సభకు తరలి వెళ్లిన గులాబీ దండు

నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఆదివారం నేరేడుచర్ల పట్టణము, మండలంలోని అన్నీ గ్రామాల నుంచి భారీ స్థాయిలో గులాబీ దండు తరలి వెళ్లారు,బి ఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కోలాట బృందాలు, డప్పుకళాకారుల నృత్యాలు, బాణా సంచా పేల్చి, వీధుల్లో ర్యాలీలు నిర్వహించి జై తెలంగాణ... జై కేసీఆర్... జే కేటీఆర్... జై జగదీశ్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శనగా బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఒరుగల్లు బాట పట్టారు. సభకు తరలివెళ్లే



అభిమానుల కోసం ప్రతి వాహనంలో త్రాగడానికి వాటర్ ప్యాకెట్లతో పాటు తినటానికి అన్నీ ఏర్పాట్లును ఆయా గ్రామాల నాయకులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేశాబాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండయ్య, నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, మర్రుశ్రీను, బొడ్డుపల్లి సుందరయ్య, షేక్ బషీర్, నర్సింహా, పుల్లయ్య, జిలకర రామస్వామి, అనంత రెడ్డి, రాపోలునవీన్, పంగ శ్రీను, తుమ్మలూరి సైదిరెడ్డి, వెంకన్న, లచ్చిరెడ్డి, సైదులు, భరత్, వినాయకరావు, నర్సిరెడ్డి, రాంరెడ్డి, రాజేష్, శేఖర్, నర్సింహారావు, లకు మల్ల రవిందర్, కుంకు చిన్నయ్య,చిట్యాల శీను,తదితరుల ఉన్నారు.

## తైక్వండో లో గోల్డ్ మెడల్ సాధించిన గమన్ రెడ్డి

నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నేరేడు చర్లకు చెందిన కొణతం గమన్ రెడ్డి తెలంగాన తైక్వండో అసోసియేషన్ ఆద్వర్యం లో హైదరాబాద్ యూసఫ్ గూడ లో జరిగిన మొదటిఇండో నేపాల్ ఇంటర్నేషనల్ చాంపియన్షిప్ 2025 అండర్ 22 కిలోల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించారు. బ్లాక్ బెల్ట్ గ్రేడ్ లో ఉన్న గమన్ రెడ్డి ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్తాయిలో మొత్తం 8 మెడల్స్ గోల్డ్5, సిల్వర్3సాధించారు. 2025 లో పంజాబ్, శ్రీలంక, అర్జెంటీనా లో జరగబోతున్న ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్నారు.. అల్కాపూర్ టౌన్ షిప్ లోని మార్నింగ్ రాగా కమ్యూనిటీలో నివాసం ఉంటున్న గమన్ రెడ్డి, స్కాలర్స్ అకాడమి లో 5వ తరగతి విద్యనభ్యసిస్తున్నారు, టౌన్ షిప్ లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు సిట్స్ సంస్థ లో శిక్షణ పొందుతున్నారు. గమన్ రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి ల మనుమడు. గోల్డ్ మెడల్




సాధించడం పట్ల తల్లిదండ్రులు ఉదయ్ కుమార్ రెడ్డి, శోభన కుటుంబ సభ్యులు, ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, మార్నింగ్ రాగా నివాసితులు, స్కాలర్స్ అకాడమి ఉపాధ్యాయులు అభినందించారు

## దేశ సమగ్రత సంరక్షణకు కంకణ బద్ధులు కావాలి



నేరేడుచర్లఏప్రిల్27ప్రభాతవార్త

ద్దేశ సమగ్రతకు సంరక్షణకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు, ఆదివారం ఆమె మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిించిన సందర్భంగా మాట్లాడుతూ మన్ కీ బాత్ లోదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పహల్గాం బాధితులకు సంతాపం తెలిపి ఉగ్రవాదుల దుర్మార్గం గురించి భాధాకరం అని ఇప్పుడిప్పుడే కాశ్మీ ర్లో కుంకుమ పువ్వు పంట ఉత్పత్తి పెరిగి ఆర్థిక పరిస్థితి మెరుగుగా వున్న ఈ సమయంలో ఈ సంఘటన దురదృష్టకరమైనదని చెప్పారని పేర్కొ న్నారు కార్యక్రమంలో మన్ కీ బాత్ జిల్లా కోఆర్డినేటర్ వంగవీటి శ్రీనివాస్ రావు, పట్టణ మన్ కీ బాత్ ఇంచార్జ్ కాలం నాగయ్య, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, నేరేడుచర్ల పట్టణ సంరచనా ప్రబారి శోభా రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, కాల్వ సైదులు, అంబటి నాగేశ్వరావు, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేరేడుచర్లలో అమావాస్య అన్నదానం

నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్లలో శ్రీ కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలోదాతల సహకారంతో సుమారు 500 మందికి అన్నదానం చేశారు, ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు,వుటుకురి నటరాజు,ఉప్పల పుల్లయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,పోలిశెట్టి అశోక్ గుండా సత్యనారయణ,భువనగిరి అంజయ్య,కంది బండ సురేశ్ ,శింగిరి కొండ లచ్చయ్య,గజవెల్లి వెంకటేశ్వర్లుకందిబండ హరిప్రసాదు, పాల్వాయి గోపాలకృష్ణ,జులురి అశోక్,చెరుకు రాము ,పైడిమరి వాసు,అనిల్ గుక్తందిబండ

## రజతోత్సవ సభకు తరలి వెళ్లిన సోషల్ మీడియా వారియర్స్

నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త



వరంగల్ జిల్లా లోని ఎల్కతుర్తి లో బి. ఆర్. ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు ఆదివారం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బృందం తరలి వెళ్లారు, తరలి వెళ్లిన వారిలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ యల్. నాగార్జున, బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, హుజూర్ నగర్ పట్టణ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, అభిమల్ల నాగరాజు, నేరేడుచర్ల పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ ఇంజమూరి రాజేష్, సభ్యులు, మాతంగి శ్రీను, మఠంపల్లి సోషల్ మీడియా సభ్యులు నందిపాటి సోమయ్య, గరిడేపల్లి మండల సభ్యులు కడారి రవికుమార్, చింతలపాలెం సభ్యులు చలికంటి కరుణాకర్, తదితరులు ఉన్నారు

## బ్రాహ్మణ సంఘ మహిళలు రాజకీయంగా ఎదగాలి

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



బ్రాహ్మణ సంఘం మహిళలు రాజకీయ, సామాజిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందాలని బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు డాక్టర్ నారపరాజు వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం కనకదుర్గ దేవాలయం లో మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన రాధికా దేశ్ ముఖ్ జిల్లా న్యాయస్థానం ఏ.జీ.పీ గా ఎన్ని కైన శ్రీనివాసుల రేణుక కు ఘనంగా సన్మానం నిర్వహించారు. త్వరలో జరగబోయే మున్సి పాలిటీ స్థానిక ఎన్నికల్లో బ్రాహ్మ ణులకు సముచిత స్థానాలను రాజకీయ పార్టీలు కేటాయించి గౌరవించాలని కోరారు. బ్రాహ్మణ సంఘం మహిళలకు పదవులు ఇప్పించడంలో కృషి చేసిన మంత్రివర్యులు ఉత్తమ్కుమార్ రెడ్డి కి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాహ్మణ సం ఘం ఉపాధ్యక్షులు దామోదరా చార్యులు ఆహ్వానం పలకగా సంఘ సభ్యులను పూల మాల లతో, పట్టు శాలువలతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ధూళి పాళ రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి రమణారావు, శేషగిరి రావు, కోశాధికారి శ్యాంసుందర్, ఉమా, దీప, అంజని, కల్వకొల ను ప్రసాద్, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, శ్రీనివాసుల రవికుమార్, మురళీధర్ రావు, బాచిమంచి చంద్రం, కొండయ్య, సిగ మోహా న్, అడ్వ కేట్ శ్రీనివాసరావు, పాల్గొ న్నారు.




## కార్మికులు, ఉద్యోగులు శ్రద్ధగా భద్రతా సూత్రాలను పాటించాలి



మేళ్లచెరువు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ఆవరణలో ఆదివారం జరిగిన జాతీయ భద్రతా వారోత్సవ సభలో డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు ప్రతి ఒక ్కరు ప్రతినిత్యం ప్రతి నిమిషం భద్రతా సూత్రాలనుఔ, భ ద్రతా నియమాలను శ్రద్ధగా పాటించాలని కోరారు. రెయిన్ ఇండస్ట్రీయస్లో మొదటి నుంచి భద్రతా నియామాలను శ్రద్ధగా పాటిస్తూ భద్రతకు అధిక ప్రాధాన్యఔత ఇస్తున్నాంని అభినందించారు. పరిశ్రమ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాంరెడ్డి మాట్లాడుతూ ప్రియా సిమెంట్ ప్రారంభం నుంచి ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం గురించి, విద్య, వైద్యం సౌకర్యాల గురించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గొప ్ప స్థాయిలో ఇంగ్లీష్ మీడియం స్కూల్, అన్ని సౌకర్యాలతో, అని ్న హంగులతో ఉచిత వైద్యశాల నిర్వహిస్తూ ఉచిత మందులు అందజేస్తున్నామని, పరి శ్రమ కాలనీ ఆవరణలో భారీ స్థాయిలో గోశాల నిర్మించి 180 ఆవులను పెంచుతున్నామని, కాలనీలో శ్రీవిజయగణపతి దేవాలయం, శ్రీకోదండ రామాలయం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయాలు నిర్మించి ప్రతినిత్యం అభిషేక కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని, సకల దేవీ దేవతలకు నిలయమైన గోవులను పెంచడంలో, ఆధ్యాత్మిక దైవ కార్య క్ర మాలకు పెద్ద స్థాయిలో ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నామన్నారు. ఈకార్య క్రమాల్లో హెచ్ఆర్డిజిఎం చెరుకువాడ వెంకటేశ్వర రావు, భద్రత అధికా రి శ్రీనివాసరావుతోపాటు అన్ని విభాగాల అధికారు లు, ఉద్యోగులు,కార్మికులు,కుటుంబాలసభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు



మేళ్లచెరువు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటే శ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సెక్రెటరీ పోలిశెట్టి సరస్వతి అశోక్ ల పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద ఇంజమూరి లక్ష్మ్మమ్మ ,రేడాపంగా శోభన్ల నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మహిళా విభాగం కోశాధికారి గారిణె రాధిక , సోమప్ప మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ పోలిశెట్టి అశోక్ ఊట్కూరి నటరాజ్ పాల్వాయి గోపాలకృష్ణ జూలూరి అశోక్ కంది బండ హరిప్రసాద్ గుండా సత్యనారాయణ బోనగిరి అంజయ్య గరిణెసతీష్ కంది బండ రవి కంది బండ సురేష్ మా శెట్టి

## మల్లయ్యకు ఆర్థిక సహాయం అందజేత



*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

ఇటీవల రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో పిడుగుపాటుకు గురై బండి మల్లయ్యకు చెందిన 50 గొర్రెలు మరణించడంతో ఉపాధి కోల్పోయిన ఆ కుటుంబానికి చెంగిచెర్ల కురుమ యువ చైతన్య సమితి కురుమ సంఘం సహకారంతో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ 23 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లయ్య కుటుంబానికి తమ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో రాజపేట మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్, చెంగిచెర్ల కేవైసీఎస్ అధ్యక్షులు కడకంచి కిరణ్, చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల పర్వతాలు, కురుమ ప్రధాన కార్యదర్శి, సీర వెంకటేష్, కురుమ ఉపాధ్యక్షులు కడకంచి బీరయ్య కురుమ, వైస్ చైర్మన్ నారిగే రమేష్ కురుమ, కురుమ సంఘం నేతలు దయ్యాల శ్రీను, కోరే వీరయ్య, పోసుగొండ రాములు, కోరే మల్లేశం, బండి శ్రీను,పోసుగొండ బాబు, పోసుగొండ మధు,నోముల యాదగిరి, జల్లి సిద్ధులు, చిందం భాస్కర్, కమల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట, బేగంపేట గ్రామాలలో ప్రదర్శన



*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

బేగంపేటతో పాటు రేణికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నాగేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం డబ్బు చప్పులతో భారీ ఊరేగింపు తో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా స్వరాజ్యం, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అభాసుపాలు చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, గత పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాశ్మీర్ పుహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, అమరులైన స్మరించుకుని మోనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రార్థించారు, దేశం ఫస్ట్ రాజకీయం నెక్స్ట్ అనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ పాటిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, ఇంజ నరేష్, నమిలే కేదార్ గౌడ్, మేడిశెట్టి సురేష్, గౌర భిక్కులు, రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి బొద్దుల మోనిక, మాజీ ఎంపిటిసి కోరే లలిత, మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలుఉపేంద్ర పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ కోరే వీరయ్య, బుడిగె నరసయ్య, నాగపూర్ భాస్కర్, బూరుగు నర్సి రెడ్డి, కరాటే బాలు, మాజీ ఎంపిటిసి రాంగళ్ళ కృష్ణ,కోరే మల్లయ్య,కొక్కొండ సిద్ధులు, రంగ ఆంజనేయులు,రావుల హరిబాబు, గొర్రె మల్లేశం, పోసుగొండా రాములు, బాలరాజు,రంగా రాములు, బొద్దుల ఆదినారాయణ, బాల నరసయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళ కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన గౌడ యువజన సంఘం కమిటీ

*మోటకొండూర్ ఏప్రిల్ 27 ప్రభాత వార్త*



అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్, అధ్యక్షులుగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, జనరల్ సెక్రటరీగా ఆలేటి నవీన్, సెక్రటరీ నల్లమాస ప్రవీణ్, బబ్బురి మధు, శిగ సుధాకర్, శిగ శ్రీనాథ్, కోల భాను, రంగు జాంగిర్, కోల భువన్, బాలాజీ శిగ సాయి, శివ దయాకర్, మాటూరి నాగరాజ్, రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్, నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్, కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో అమావాస్య అన్నదానం



*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమం రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. మొదటగా శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టారు. పెద్దల జ్ఞాపకార్థం గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు. 300 మందికి పైగా అన్న ప్రసాద విత్తరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవా ర్త*



రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి నాయకత్వంలో జరిగాయి. అన్ని గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ లో జరిగే సభకు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు.

## వక్ఫ్ చట్టం 2025 పేద ముస్లింల చుట్టం

*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



రాజాపేట మండలం లో వక్ఫ్ బోర్డు సంబంధించి కార్యాశాల ఆదివారం నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు కో కన్వీనర్ గా ఫకీర్ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్ 2024. 2025 లో వున్న అంశాలను, కేంద్ర ప్రభుత్వం ఎటువంటి మార్పులు తేబోతున్నారని విషయాన్ని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి సంబంధించిన ఏవైనా ఆస్తులను తీసుకుని ఉంటే వాటిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని, అన్ని విషయాల్ని ఇకపై నుంచి ఏరియాకు చెందిన కలెక్టర్ చూసుకుంటాడన్నారు. సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ కౌన్సిల్లో ముస్లింలే ఉండాలని ఇంతకుముందు రూల్స్ చెప్తున్నాయి కానీ ఇకపై నుంచి కనీసం ఇద్దరు నాన్ ముస్లిమ్స్ ఉండాలన్నారు. ఇద్దరు మహిళలు ఉండాలని చెప్పారు. ఇంతకుముందు ఒక బోర్డ్ వచ్చి భూమిని లాకుంటే మన దేశంలోని సివిల్ కోట్లు అందులో పట్టించుకోలేదని, వక్ఫ్ బోర్డ్ పై నేరుగా హైకోర్టులో కూడా పిటిషన్ వేయవచ్చు అన్నారు

## కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిక

*రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవా ర్త*



టిఆర్ఎస్ పార్టీ 25 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా, బేగంపేట గ్రామంలో నుండి కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ మిల్క్ సెంటర్ చైర్మన్ పేట రాజయ్య, మాజీ మిల్క్ సెంటర్ చైర్మన్ తోట సత్తయ్య, మాజీ వార్డ్ మెంబర్ జిల్లా పెద్దోళ్ల రమేష్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బేగంపేట టిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా రాజపేట మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు నీల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పంబ కరుణాకర్, మాజీ ఎంపీటీసీ లేగల శ్రీలత, ఎడ్ల ఇంద్రారెడ్డి, బాహుపేట బాలరాజు, మంత్రాల సుమన్, చిగుళ్ల గణేష్, వినయ్, కూతురు హరీష్, నీల బిక్షపతి, కూతురు నరసింహులు, నాగారం రామచంద్రం జిల్లా ఆంజనేయులు తదితరులు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లో చేరారు.

# యాదగిరి గుట్ట వార్త



## మహా ధర్నాను జయప్రదం చేయాలి

*తుర్కపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



నేడు సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఆదివారం తుర్కపల్లి లోని సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల సాధనకై నిర్వహిస్తున్న మహా ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు .ప్రజా సమస్యలపై పాలకులకు సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, పాలకులు మారుతున్న పాలన తీరు మారడం లేదని, ప్రాధాన్యత క్రమంలో చేపటాల్సిన పనులను ఏళ్ల తరబడి నానుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య ,గడ్డమీది నరసింహ, తలారి మాతయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, కడియాల నాగులు, గుండెబోయిన వెంకటేష్ పాల్గొన్నారు

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



*ఆలేరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

ఆ బిసీ కాలనీ లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం యూత్ అధ్యక్షులు ఎలుగాల హరికృష్ణ గులాబీ జెండా ఆవిష్కరించారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, డీసీసీబీ మాజి చైర్మన్ గింగిడి మహేందర్ హాజర య్యారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని, కెసిఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, సెక్రటరీ జెనరల్ కుండె సంపత్, మాజి పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, కర్రే అశోక్, మోర్చాల రమణ రెడ్డి, వస్పరి రవీ కుమార్,పోరెడ్డి శ్రీనివాస్,జుకంటి ఉప్పలయ్య,చందు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



*తుర్కపల్లి, ఏప్రిల్ 27 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో పల్లెపహాడ్, పెద్దతండ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. సేకరించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. రైతుల ఖాతాల్లోకి డబ్బులు త్వరగా జమ అయ్యే విధంగా చూడాలని అన్నారు

# ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష ్యం వహించడం తగదని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలు వెంటనే అమలు చేయాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 1983 తొలి తెలంగాణ ఉద్యమకారులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతో పాటు వారికి గౌరవ పెన్షన్, ఇండ్ల స్థలాలు, ఉచిత వైద్య సదుపాయంతో పాటు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఇప్పటికే చాలా మంది ఉద్యమకారులు ప్రాణలొదిలారని మిగిలిన 3,750మంది ఉద్యమకారులతో కలసి రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో తొలి తెలంగాణ ఉద్యమకారులు దేవత్ కిషన్ నాయక్, కక్కిరేణి వెంకన్న, వున్నం సత్యనారాయణ, హజారి రంగయ్య, కొల్లూరి రామారావు, బందు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, బత్తుల మల్లమ్మ, ఒరుగంటి రాచమ్మ, నర్సింహ్మారావు, మున్నిబీ, జగిని దయానంద్, దుబ్బాక నర్సింహ్మారెడ్డి, మంగతాయారు. ఆదిలక్ష్మి, కుంట్ల నాగిరెడ్డి, శశిరేఖ, కన్యాకుమారి, పాలవరపు వెంకటేశ్వర్లు, అల్లుబెల్లి వెంకటరెడ్డి,

## ధాన్యం తరలింపులో జాప్యం చేయవద్దు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



మోడల్ స్కూల్స్లో ఆరవ తరగతిలో అడ్మిషన్ల లో భాగంగా నిర్వహించిన ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం సూర్యాపేట మండలం ఇమంపేట మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్య తలెత్తకుండా పారదర్శకంగా మోడల్ పాఠశాల ప్రవేశాలను నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట ఐ కే పి కొనుగోలు కేంద్రాన్ని, కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇమంపేట కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 3150 క్వింటాల ధాన్యం, కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి 5518 క్వింటాల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. పెన్ పహాడ్ మండలంలోని వెంకట సాయి రైస్ ఇండస్ట్రీస్, సూర్యాపేట లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్ లను కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, సెంటర్ ఇన్చార్జిలు పద్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా రెపరెపలాడిన బిఆర్ఎస్ పార్టీ జెండాలు

.నూతనకల్.. ఏప్రిల్ 27 ప్రభాతవార్త..

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను ఎగరవేసి కేకులను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి, భారీగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి భారి మార్పులు తీసుకురావడానికి ఈ రజతోత్సవ మహాసభ మాంది పలుకుతుందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండడానికి ప్రతికూరించే సభగా ఈ సభను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గుర్తుంచుకునేలా ఈ సభ నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు గాడు దుల రజిత లింగరాజు యాదవ్, మందడి సోమిరెడ్డి, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, గుగులోతు



నర్సింగ్ నాయక్, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, కోటేష్, బిక్కి బుచ్చయ్య గౌడ్, పులుసు లింగ మల్లయ్య, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

నూతనకల్.. ఏప్రిల్ 27 ప్రభాత వార్త.

.రైతులు నాణ్యమైన, తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఓ సమ్మటి వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఉప్పుల పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల ఏకసాయిలు, మాజీ సర్పంచ్ గోరుగంటి ఉషారామకిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది లింగయ్య, మాజీ ఎంపీపీ నూకబత్తిని జానయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తిరుమల ప, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఆకుల శ్రీను, కొరివి గంగయ్య, మాదాను సురేష్, మన్యం లింగయ్య, యువజన నాయకులు దేశపు ఎల్లయ్య, లింగంపల్లి సోషల్ మీడియా సద్గుణ చారి, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## వరంగల్ సభకు బయలుదేరి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి ఏప్రిల్ 27 ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభ వరంగల్ కు బయలుదేరిన తాటిప ాముల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు వెళ్లిన వారిలో .కోటగిరి నరేష్, కారుపోతుల అంజయ్య, ఎర్ర శ్రీను, నాయిని మల్ల య్య, అయిల ఉపెందర్, దయా యాదవ్, నాయిని ఉపేందర్, పెరుమాండ్ల పురుషోత్తం, ఎర్ర సుధాకర్, యామగని అవిలయ్య, భాషపాక స్వామీ తదితరులు ఉన్నారు.

## అమావాస్య తిథి సందర్భంగాఅన్నదానం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



అమావాస్య తిథి సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని ఏరియా ఆసుపత్రిలో ఆదివారం అన్నదానం చేశారు. మహాలక్ష్మి క్యాటరింగ్ యజమాని మాశెట్టి నరేష్ తండ్రి మాశెట్టి నాగయ్య, తాత దారం రామయ్యల జ్ఞాపకార్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ గురుస్వాములు పరశురామ అవార్డు గ్రహీత రంగు ముత్యంరాజు గౌడ్ , భూపతి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ అన్ని దానం లకన్నా అన్నదానం మిన్న అని అన్నారు. అన్నదానం చేయడం మూలంగా అన్నపూర్ణ దేవి, అన్నదాన ప్రభువు అయినా అయ్యప్ప స్వామి అనుగ్రహం లభిస్తుందని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, అమావాస్య తిదులలో సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా భావనతో పనిచేయాలని, నిరాశ్రయులను చేరా దీసి తమకు తోచిన సహాయం చేయాలనీ అప్పుడే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు , ఇతరులు ఎవరైనా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ జిల్లా కోశాధికారి మాశెట్టి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు, మొరిశెట్టి సత్య నారాయణ, వెంకటేష్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి అమానవీయం

తిరుమలగిరి ఏప్రిల్ 27 ప్రభాతవార్త.

జమ్ము కాశ్మీర్ పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి మరణహోమం అమానవీయమని, ఈ దాడి ని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లల యాదగిరి అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి మోనం పాటించారు. అనాగరిక చర్య, ఉగ్రవాదులు కేవలం హిందువుల లక్ష ్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతుందని ఇది ముమ్మాటికి పిరికిపంద చర్య అని స్పష్టం చేశారు. ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పర్యటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజలకు నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తిపిరాల శ్రీకాంత్ , మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఎగ్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎల్లముల కొమురెల్లి, రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కనుక అశోక్, జంపాల శ్రీను, సుంచు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో మరిన్ని మెరుగైన వసతులు కల్పిస్తాం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మార్కెట్ యార్డులో కనీస మౌళిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అకాల వర్షాలతో ఆదివారం మార్టెక్ యార్డులో తడిసిన ధాన్యంను ఆయన సందర్శించి పరిశీలించారు. జరిగిన నష్టం, మౌళిక సదుపాయాలు, తదితరాలను ఆయన అధికారులు, రైతులు, రైతు ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యంను సైతం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, మూసీ కాలువ మూలంగా ఈ ప్రాంతంలో రోజు రోజుకు సాగు పెరుగుతుందని, ధాన్యం పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ఉన్న మార్కెట్ యార్డులో మరిన్ని సదుపాయాలను పెంచుకునేందుకు త్వరలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. సిసి కల్లాలు సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరు మధ్యలో నిల్చి ధాన్యం తడిసిపోయిందని, కల్లాలను రిపేరు చేయించడంతో పాటు మరిన్ని సిసిలు వేయించి మౌళిక సదుపాయాలను మెరుగుపర్చడం జరుగుతుందన్నారు. రైతులు అధ్యైర్య పడవద్దన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యంను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వేగవంతంగా కాంటాలు అయ్యేలా సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. కాంటాలు వేయడం, కొనుగోలు



చేసిన ధాన్యంలో మిల్లర్లకు పంపించే విషయాల్లో ఎలాంటి జాప్యం జరుగవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, మార్టెక్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల సాయిలు, మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవరెడ్డి, ఎండి.గౌస్‌ఖాన్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## చౌటుప్పల్




## వరంగల్ బిఆర్ఎస్ సభకు తరలి వెళ్లాన గులాబి శ్రేణులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



వరంగల్‌లో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు చౌటుప్పల్ మండలం నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. బహిరంగ సభకు వెళ్తున్న వాహనాల ర్యాలీని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి నేటి వరకు పార్టీ చేపట్టిన ఉద్యమాలను, సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశం, తాడూరి పరమేష్, టి.నర్సింహా, అల్మాసిపేట కృష్ణ, బొడ్డు రాజేందర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం, బొమ్మిరెడ్డి వెంటక్‌రెడ్డి, చిన్నం బాలరాజు, మహేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.

## ఓరుగల్ మహాసభకు కదం తొక్కిన గులాబీ దళం

*త్రిపురారం. ప్రభాతవార్త:*



స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన నాటి తెలంగాణ రాష్ట్ర సమితి( టిఆర్ఎస్) ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా రూపాంతరం చెంది ప్రస్తుతం బారాస( బి ఆర్ఎస్) గా మనవడ లో ఉన్న గులాబీ పార్టీ రజతోత్సవ మహాసభకు మండలంలోని పార్టీ శ్రేణులు పలు వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నోముల భగత్ మార్గ నిర్దేశంలో రజతోత్సవ మహాసభల విజయవంతం పై విస్తృత ప్రచారం నిర్వహించి ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి భారీగా పార్టీ శ్రేణులను సమీకరించి వరంగల్ రజతోత్సవ సభకు ఆదివారం తరలి వెళ్లారు. మండల కేంద్రంలో పార్టీ మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు మజ్జిగపు వెంకట్ రెడ్డి, అనుము ల శ్యాంసుందర్ రెడ్డి, బైరం కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్, నగిరి వెంకన్న, సయ్యద్,నగిరి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభ కరపత్రం ఆవిష్కరణ

*. త్రిపురారం. ప్రభాత వార్త.*



సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేసిన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ ల జన జాతర సభ ఈనెల 28 నల్గొండ నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ దేశంలోని అస్పృశ్యత, అంటరానితనం, కుల వివక్షత, సామాజిక అణచివేత వంటి అసమానతలపై అక్షర ఉద్యం చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే, బార త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లు ఎదుర్కొన్న సామాజిక, కుల వివక్షతలే వారిని ప్రపంచంలో శక్తివంతమైన నేతలుగా తయారు చేసిందన్నారు. సంఘం మండల అధ్యక్షులు మేకల వెంకన్న, బైరం రవి, సిఐటియు మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, సతీష్, బాలస్వామి, మోహన్ రావు, శ్రీకాంత్, మహేష్ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*



ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామాల అశోక్ అన్నారు. పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 10వ వార్డులో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు డా॥ రావుల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. కేవలం పద్మశాలీలకే కాకుండా ఇతర ప్రజలకు సైతం తమ సేవలను అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, ట్రెజరర్ జెల్లా రమేష్, తడక మోహన్, చేతన్, కానుగు వెంటకయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో మాచర్ల రంగయ్య, రాపోలు బావనారుషి, కర్నాటి గోరక్‌నాథ్, పి.సంజాయ్‌మూర్తి, కాలనీ వాసులు గోశిక లక్ష్మయ్య, ఆనంద్, వనం ధనుంజయ్య, దబ్బటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే పార్టీ లక్షం

*మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*



సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్ళు అన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జ్, జాతీయ క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణలో పార్టీ పటిష్టతే లక్ష్యంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానికంగా పార్టీ మండల అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ తో కలిసి సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పథకం కింద 5 లక్షల రూపాయల భీమా పథకం అమలుతో పాటు, సభ్యత్వం ఉన్న తల్లిదండ్రులు లేని పిల్లల విద్యాపరంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శంకర్ రావు, వెంకట్ రెడ్డి, సైదులు, బుల్లెద్దు నవీన్, శేఖర్, లింగ నాయక్ తదితరులున్నారు.

## ఎల్కతుర్తికి కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

*కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :*

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ వజ్రోత్సవ సభకు కూసుమంచి మండలంనుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు వేముల వీరయ్య నాయకత్వంలో మండలంలోని పలు గ్రామాలనుంచి బయలు దేరిన బస్సులు మండల కేంద్రానికి చేరుకుని భారీ ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. కూసుమంచి ప్రధాన సెంటర్ నుంచి ఈ ర్యాలీ శివాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జిందాబాద్..జై తెలంగాణ...నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆసిఫ్ పాషా, హోటల్ నాగన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలను సువెన్ కంపెనీ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయడం హర్షణీయమని సూర్యాపేట డిఎస్పి పార్థసారథి అన్నారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని సువెన్ ఫార్మా కంపెనీ సమీపంలోని భరోసా సెంటర్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యపేట డిఎస్పి కె పార్థసారథి ఉచిత శిబిరాన్ని ప్రారంభించి మొదటగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు చేసి వ్యాధులను నిర్ధారించి, వాల్సిన నెలసరి మందులను కూడా ఉచితంగానే అందజేయడం హర్షించదగిన విషయమని అన్నారు. కంపెనీ హెచ్ ఆర్ సీనియర్ మేనేజర్ బి వెంకటరమణ మాట్లాడుతూ సువెన్ ఫార్మా సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని సువెన్ ఫార్మ పరిసర ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని కోరారు. సూర్యాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువమంది డయాబెటిస్, బీపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్య విషయంలో ఇలాంటి వ్యాధులు కొంచెం కలవరం పెట్టడం బాధాకరమన్నారు. పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని, ఆరోగ్య నియమాలను, వ్యాయామ నియమాలను అవలంబిస్తూ జీవనశైలిలో మార్పులు తెచ్చుకొని వ్యాధులను నివారించుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం సువెన్ ఫార్మా నిరంతరం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందని హామీ ఇచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైకనాలజిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాల ఉచితపరీక్షలు జరుపుతున్నామని వివరించారు. ప్రజల ఆరోగ్యం కోసం సువన్ ఫార్మా చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకొని వ్యాధులను తగ్గించుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని వెంకటరమణ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ దుస్సా సైదులు, ఇ హెచ్ ఎస్ పివి రమణ, మెయింటెనెన్స్ ఎం శ్రీనివాసరావు, ప్రొడక్షన్ పి సతీష్, టి మధు, బి కృష్ణ, జీవన్ నాయక్, ఓ హెచ్ సి డి విజయ, బెల్లి విజయ, సువేన్ సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యామందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరుమలగిరి ఏప్రిల్ 27 ప్రభావత వార్త.

20012002 శ్రీ వాణి విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజు తిరుమలగిరి మండల కేంద్రంలో శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. 23 సంవత్సరాల వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు . హాజరైన ఉపాధ్యాయులను విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆనాటి ప్రిన్సిపాల్ చంద్రమోళి , ఎస్ వెంకటేశ్వర్లు , అశోక్ రెడ్డి , రాములు , శర్మ , నారాయణ , వీరయ్య మరియు తోటి విద్యార్థులు ఎస్. విద్య, ఏ. సందీప్, ఎం. సోమేష్, ఎం. సందీప్ నేత, వి. శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కదిలిన గులాబీ దండు

భువనగిరి రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త



:భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పార్టీ జెండాను ఎగురవేసి రజతోత్సవ ఉత్సవాలను కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కెసిఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచెయ్యకుండా పోరాటం చేసి తెలంగాణ స్వరాష్ట్రం తీసుకొచ్చారని, బిఆర్ఎస్ పార్టీ స్థాపించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి కావొస్తున్నా తరుణంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అధ్యక్షతన జరగబోయే భారీ బహిరంగ సభలో వారి సందేశం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ప్రజల తరుపున ప్రజా సమస్యల పై పోరాటం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. నేడు వరంగల్ లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నుండి అత్యధిక సంఖ్యలో గులాబీ దండు కదిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష, మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, నాయకులు, గ్రామ ప్రజలు వెళ్తున్నట్లు తెలిపారు.

## బిజెపి పార్టీకి రాజీనామా చేసిన బీజేవైఎం జిల్లా నాయకులు

బీబీనగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



బీబీనగర్ పట్టణానికి చెందిన బిజెవైఎం నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ తో పాటు పెంచికల సత్యశివసాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్, ఆకుల సాయి కుమార్ ఆదివారం భారతీయ జనతా పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్ కబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 1012 సంవత్సరాలుగా బిజెపి సిద్ధాంతాలకు అణుగుణంగ బిజెపి పార్టీ బీజేవైఎం ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమించినట్లు తెలిపారు.మారిన పరిస్థితుల వల్ల మేము నేటి నుంచి బిజెపి పార్టి కోసం పని చేయడం మాని, పార్టీలో ఉండటం ఇష్టం లేక పార్టి పదవులకు పార్టి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని తెలిపారు.బీజేపీ స్థానికంగా ప్రతి పక్ష పాత్ర పోషించడంలో విఫలం అయ్యిందని,అధికార పార్టీ ప్రకటించిన పథకాల అమలులో సంక్షేమ పథకాల నిర్వహణలో పూర్తి గా విఫలమైనా . స్థానిక బీజేపీ నాయకత్వం అధికార పార్టీనీ ప్రశ్నించడంలో విఫలమైనట్లు తెలిపారు.పార్టీ అదికార కార్యక్రమాల్లో అట్టడుగు స్థాయి కార్యకర్తలకు సమాచారం అందించిన ఊసే లేదని, ఇలాంటి చర్యలతో పార్టికి క్యాడర్ కు మధ్య దూరాన్ని పెంచారని అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ విషయాన్ని సైతం తెలియజేయకపోవడం చాలా బాదాకర విషయం అని అన్నారు.సిద్దాంతాలను గాలికి వదిలేసి. వ్యక్తిగత భజన,వ్యక్తిగత స్వార్థంతో పార్టిని కొంత మంది వ్యక్తులకు తొత్తు గా మార్చడం నచ్చకనే మా ఈ నిర్ణ యం తీసుకున్నట్లు చెప్పారు.ఐదు సంవత్సరాలు కార్యకర్త ప్రజల కోసం అదికార పార్టీపై కొట్లాడితే జనాల్లో మంచి అభిప్రాయం వచ్చినపుడు పార్టి టికెట్ మాకంటే మాకని కొట్లాడి పార్టీ టికెట్ తెచ్చుకొని చివరికి పక్క పార్టిలకు లోలోపల మద్దతును ఇచ్చేటటువంటి వ్యవహారం నచ్చట్లేదు అని తెలిపారు.గ్రామీణ స్థాయిలో కష్టపడి పార్టీని నిలబెట్టిన కార్యకర్త వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ సర్పంచ్ పదవులకు పోటి చేద్దాం అంటే వెన్ను తట్టి నిలిచే నాయకుడే లేరని అన్నారు.కార్యకర్త కార్యకర్త గానే ఉంటూ జెండాలు మోస్తూనే మిగలాలా, పెద్ద నాయకులకు ఊడిగం చేస్తూనే ఉండాలా, కార్యకర్త ప్రజా ప్రతినిది కావొద్దా అని సూటిగా స్థానిక నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తకు మంచి అయినా చెడు అయినా నిలబడి ధైర్యం చెప్పే నాయకుడు లేడని, కార్యకర్తలకు ఏదైనా సమస్య ఎదురైతే,ఎవరి పైన ఐతే కొట్లాడుతామో తిరిగి వారి దగ్గరికే వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.ఇంత కాలం మాకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తు మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడు మాకు ఇలాగే అందిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్

మోత్కూర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

కాశ్మీర్లోని పహల్గంలో ఉగ్రవాద దాడి సంఘటన దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను కల్చివేసిందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మనకి బాత్ కార్యక్రమంలో వెల్లడించినట్లు మోత్కూర్ మండల బిజెపి పట్టణ నాయకులు తెలిపారు ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్ర మోడీ ప్రసంగించిన కార్యక్రమాన్ని పాత్రికేయులకు తెలిపారు. కాశ్మీర్లో వివిధ ఉత్పత్తులు ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుస్తున్న దృష్టిలో పెట్టుకొని ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు నరేంద్ర మోడీ ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మ ండల బిజెపి అధ్యక్షులు గుదే మధుసూదన్ రావు, ఏనుగు జితే ందర్ రెడ్డి, పసునూరి చం ద్రారెడ్డి,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడామంజుల తు ంగతుర్తి నియోజకవర్గం కోకన్వీనర్ కూరాకుల వెంకన్న మాజీ రైల్వే బోర్డు నెంబర్ కోనతం నాగార్జున్ రెడ్డి మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మన్ కి బాత్ మోత్కూర్ పట్టణ కన్వీనర్ జినుకుల దశరథ పట్టణనాయకులు సజ్జన మనోహర్ కందుకూరి ప్రకాష్ చేకూరి మల్లేశం మరాఠీ అంజయ్య విజయలక్ష్మి ్మ మధు సోమేశ్వరి ఎడ్లరాము తీగల శ్రీధర్ గౌడ్ అన్నెపు సత్యనారాయణ జక్క మోహన్ రెడ్డి వెంకన్న శీను వివిధ బూతులలోని కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది



# రజితోత్సవ సభకు కదిలిన గులాబీ దండు

మోత్కూర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

బి ఆర్ఎస్ పార్టీ అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజితోత్సవ బహిరంగ సభకు మోత్కూర్ మున్సిపాలిటీ మరియు మండల లోని పలు గ్రామాల నుండి తుంగతుర్తి మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు వాహనాలలో ఆదివారం బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుండి బయ లుదేరిన వాహనాలలో భారీ జన సమీకరణతో గులాబీ జెండాల మయంతో కార్యకర్తలు బ హిరంగ సభకు బయ లుద రారు. పట్టణ కేంద్ర ాలలో టిఆర్ఎస్ నినా దాలతో మారుమోగింది. ఉదయం ను ండే ఏర్పాట్లను సిద్ధం చేస ుకున్న బీఆర్ఎస్ నా యకులు కార ్యకర్తలకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పులిహోర తాగునీరు ఏర్పాట్లు చేసుకుని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్, మాజీ సర్పంచ్ బయని పిచ్చయ్య, జంగ శ్రీను, గజ్జి మల్లేశం పాశం విష్ణు,మర్రి అనిల్, అండెం రాజిరెడ్డి గిరి కత్తుల శీను, తదితరులు పాల్గొన్నారు



# దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దొంగతనాల నివారణలో జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పనిచేస్తుందని, ప్రతిరోజూ తనిఖీలు, పెట్రోలింగ్ చేస్తూ నిఘా ఉంచాం, ప్రజలు పోలీసులు తెలిపే సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహా ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం సెలవులు ఉన్నందున ఎక్కువమంది దూర ప్రాంతాలకు వెళుత ంటారు .ఈ క్రమంలో ఇంటివద్ద జాగ్రత్తపరమైన చర్యలు తీసుకోవడం వల్ల దొంగత ాలను నివారించవచ్చు అని ఎస్పీ తెలిపారు. ఎక్కువ రోజులు ఇండ్లు వదిలి వెళ్ళేవారు ఇరుగుపొరుగు వారికి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు.ఇంటికి అలారం సిస్టమ్ పెట్టుకోవాలి, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ఫోన్ ద్వారా చూసుకోవాలి, ఆరుబయట మేడపైన పడుకునే వారు మెడలో ఆభరణాలు ఉంటే జాగ్రత్త గా ఉండాలి, వాకిట్లో ముగ్గులు వేసే సమయంలో ఆభరణాలను చీర పైటతో కవర్ చేసుకోవాలి అన్నారు .ఒంటరిగా మహిళలు నడిచి వెళుతూ ఉంటే ఎవరైనా అపరిచితులు అడ్రస్ అడుగుతూ మెడలో ఉన్న బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలి అన్నారు.అత్యవసర సమయంలో స్థానిక పోలీసులకు ,డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ పలు సూచనలు చేశారు. ఇంటి గేటుకు బయట వైపు తాళం వేసి ఉంచవద్దు అన్నారు.ఇంటి బయట, డాబాల పైన పడుకునేవారు తమరి మెడలో నగలని జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు.ఇంటిలో బంగారు



ఆభరణాలు ఉంచ వద్దన్నారు.బస్సుల్లో ప్రయాణాలు చేసేవారు బ్యాగ్ను తమ వద్ద ఉంచుకొని గట్టిగపట్టుకొని వెంట అంటిపెట్టు కోవాలన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు తిను బండరాలు, కూల్డ్రింక్స్ లాంటివి ఇస్తే తీసుకోవద్దు అన్నారు.ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు ,బంగారం ఆభరణాలు పెట్ట వద్దని వాటిని బ్యాంకు లాకర్లో ,భద్రంగా ఉన్న చోట దాచుకోవడం మంచిది అన్నారు.బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దు అన్నారు.వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిది అన్నారు.ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి గేటు బయట గొళ్ళెం పెట్ట వద్దు అన్నారు.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలన్నారు.ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలని అన్నారు.బయట గేటుకు లోపల నుంచి తాళం వేయాలన్నారు.బయటకు వెళ్ళేపుడు ఇంట్లో బయట లైట్ వేసి ఉంచాలన్నారు.ఎక్కువరోజులు దూం ప్రాంత ాలకు వెళితే పేపర్ బాయ్ పాల వాళ్లకు రావద్దని చెప్పాలన్నారు.నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించు కోవాలన్నారు.ఊరికి వెళ్ళేటప్పుడు నమ్మకమైన వారికి ,స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్తపరచుకోవాలని వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది అన్నారు. కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంటుందని భద్రత కూడా ఉంటు ందన్నారు.గృహాలకు సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని డివిఆర్ రహస్య ప్రదేశాలలో భద్రపర్చు కోవాలని మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షి ంచే అవకాశం ఉంటుంది అన్నారు.బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.

# భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

త్రిపురారం. ప్రభాతవార్త:





భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు అధికారాన్ని వికేంద్రీకరించి సవరించిన నూతన చట్టం భూభారతి ని అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయ వీర్ రెడ్డి అన్నారు. భూభారతి( భూమి హక్కుల చట్టం2025) చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక భూ సమస్యల పరిష్కారం కొరకు తహసీల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలోనే పరిష్కారమయ్యే విధంగా భూభారతిలో నియమ, నిబంధనలను పొందుపరిచినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల పేద ప్రజలు, రైతులతో పాటు ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ సమస్యల పరిష్కారం కొరకు వివాదాలు తలెత్తడంతో పాటు వాటి పరిష్కారం కొరకు రైతులు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి నష్టపోయారన్నారు. భూమిని నమ్ముకున్న రైతులకు భూమిపై శాశ్వత హక్కును కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. నియోజకవర్గంలోని తిరుమలగిరి (సాగర్) మండలం మాదిరిగానే త్రిపురారం మండలంలో కూడా పలు భూ సమస్యలున్నాయని, ముఖ్యంగా పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, అధికారులు, మేధావులతో చర్చించి క్షేత్రస్థాయిలో భూ సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినభూ భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజా భాగస్వామ్యంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరించి అర్హులైన వారికి వాటిని చేరువ చేసేలా చూడాలన్నారు. మండలంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్, మిస్సింగ్ సర్వే నెంబర్ల సమస్యలను తీర్చాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మండలంలోని అంజనపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 335 సర్వే నెంబర్ ను సమగ్రంగా సర్వే చేయించి న అనంతరం ఎఫ్ ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన వారికి హక్కు పత్రాలు అందించేలా కృషి చేస్తామన్నారు. సర్వేయ ర్ల కొర త కారణంగా గ్రామంలో సదరు సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దుల బందోబస్తు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుత భూభారతి చట్టంలో రైతుల భూములను ఆక్రమించుకునే అధికారం ఎవరికి లేదని, అలా లేకుండా శాశ్వతంగా రైతుకు భూదార్ కార్డును ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని పోడు, ఇతర భూముల సమస్యల పరిష్కారానికి జులై నెలలో సర్వే నిర్వహిస్తామన్నారు. అంతకుముందు కలెక్టర్ కు స్వాగతం పలికిన గిరిజన మహిళలు వారు అందజేసిన సంప్రదాయ దుస్తులు ధరించి వారితో కోలాహలంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇంచార్జ్ అదన కలెక్టర్( రెవిన్యూ ) నారాయణన్ అమిత్ మాలేపాటి, ఏఎంసి చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం చేస్తే కఠిన చర్యలు

బీబీనగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. మండలంలోని రాఘవాపురం పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆది వారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై వారం పది రోజులు కావస్తున్న కొనుగోలు ప్రారంభించకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం రైతులకు నిలువ నీడ కూడా లేదని త్రాగడానికి నీళ్ల ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఎసిఎస్ సీఈఓ కి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని చల్లని త్రాగునీరు, మజ్జిగ అందించాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన, ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం వహించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. తాను ఇకనుంచి ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు తెలిపారు.

# పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

. మిర్యాలగూడ. ఏప్రిల్ 27 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పటిష్టత కొరకు పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ సీనియర్ నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ పార్టీ పదాధికారులు కార్యకర్తలను, అన్ని మోర్చా విభాగాల బాధ్యులను క్షేత్రస్థాయిలో సమన్వయపరచుకుంటూ పార్టీని సంస్థాగతంగా బూతు స్థాయిలో పటిష్టపరుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ కొరకు పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపుతో పాటు పార్టీ పదవులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి.జిల్లా సమితి సభ్యులు పులి విద్యాసాగర్, నాయకులు రాజశేఖర్ నాయక్, భరత్ రెడ్డి, అంబటి కరుణాకర్ రెడ్డి, మలికంటి సైదయ్య, చిన్న నర్సి రెడ్డి, బ్రహ్మాచారి,వెంకన్న, యాదమ్మ, శీను తదితరులున్నారు.

# జాతర పోస్టర్ల ఆవిష్కరణ

మిర్యాలగూడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మహనీయుల ఆశయసాధనే లక్ష ్యంగా జనజాతర సభ నిర్వహిస్తున్నట్లు కే వీ పీ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు అన్నారు. ఆదివారం పట్టణంలోనివినోభనగర్ అంబేద్కర్ విగ్రహంవద్ద జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య ఆధ్వర్యంలో సభ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలు రూపు మాపాలనే అంబేద్కర్, పూలే వంటి మహనీయుల స్ఫూర్తితో నల్లగొండ పెద్ద గడియారం వద్ద ఏర్పాటు చేసిన జన జాతరలో ప్రొఫెసర్ కాశీం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. డాక్టర్ రాజు, వేనేపల్లి పాండురంగారావు, వస్కుల మట్టయ్య, వ తాళ్లపల్లి రవి, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, మత్తయ్య, శైలజ, కాశి, సందీప్, సైదులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రాజాపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాజాపేట మండలంకాల్వపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కాలపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2002 2003 విద్యా సంవత్సరం ఏడో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. గురువులు మాట్లాడుతూ రాజాపేట మండలంలోని కాల్వ పల్లి గ్రామం ఏడో తరగతి చదువుకున్న ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం చేపట్టడం ఇదే మొదటిసారి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కొనియాడారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పి. నర్సిరెడ్డి అధ్యక్షతన పూర్వ ప్రధానోపాధ్యాయులు వి. ఆనంద్ బాబు, సిహెచ్ శ్రవణ్ కుమార్, గుండు జగన్ మోహన్, ఇంజ ప్రభాకర్, పూర్వ విద్యార్థులు కళ్లెం రాజు, కాకల ఉపేందర్, కార్కర లింగం, గుంటి లింగం, చేర్యాల రమేష్, నరేష్, సిద్ధులు, ఇంజ మహేష్, గుంట శ్రీలత, గుంటి లత, సిద్ధులు, పెంట ప్రవీణ్ కుమార్, ఇంజ మహేష్, శ్రీలత, బండారి విజయ, గుండేటి శ్రీలత, శోభ విద్యార్థులు పాల్గొన్నారు. సామూహిక భోజనాలు చేశారు. గురువులను శాలువా జ్ఞాపక పూలమాలతో సత్కరించారు. మరోమారు ఆశీర్వాదం తీసుకున్నాం. కన్న తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను, చదువు నేర్పిన గురువులను, సొంత గ్రామాన్ని ఎప్పుడు మర్చిపోలేమని పూర్వ విద్యార్థులు చెప్పారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.

## బాప్టిస్ట్ మెడికల్ క్లినిక్ ప్రారంభం



నేరేడుచర్ల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్సించర్ల గ్రామంలో ఉప్పులలేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం బాప్టిస్ట్ మెడికల్ క్లినిక్ ను జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ రాపోలు కరుణాకర్, సతీమణి సీనియర్ పీడియాట్రిషన్ డాక్టర్ హెప్సిబాలు ప్రారంభించారు, ఈ సందర్భంగా డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ తన స్వంత గ్రామమైన దిర్సించర్ల గ్రామ ప్రజలకు, పరిసర గ్రామాల ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఈ క్లినిక్ ని ప్రారంభించినట్లు, ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం ప్రత్యేకంగా ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య పాస్టర్ పల్లె శ్యామ్ డేవిడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి



భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

మండల వ్యాప్తంగా మార్కెట్ యార్డుల్లో పోసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు, ఆదివారం రోజున మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం పేరుకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని కానీ నేటికీ ధాన్యాన్ని తూకం వేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తారు ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో ధాన్యం మొత్తం నిలువ ఉన్నదని మిగతా రైతులు ధాన్యం తెచ్చి మార్కెట్ యార్డుల్లో పోసేందుకు వీలులేదని అన్నారు ఈరోజు కురిసిన అకాల వర్షం కారణాలుగా ధాన్యం మొత్తం మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దయిందని వెంటనే మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు కొనుగోలు కేంద్రాలు మొత్తం పూర్తయ్యే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని మొదటిలో కొన్ని రోజులు బాగానే కేంద్రాలు నడిపిస్తారని తర్వాత రైతులను అనేక ఇబ్బందుల గురి చేస్తారని అలాంటి సంఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనివారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వీటితోపాటు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, సిపిఎం నాయకులు మల్లారెడ్డి, రైతులు రాజగోపాల్ రెడ్డి,వెంకటేష్ లింగస్వామి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు





భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

మండల పరిధిలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు కలెక్టర్ హనుమంతరావు పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు.....వారం రోజుల్లో 40 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్టగానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు నిర్మాణం పూర్తి కాగానే శాసనసభ్యులను, మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తానని తప్పనిసరిగా రావాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారులతో మాట్లాడుతూ మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరితగతిన మొదలు పెట్టాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు: కలెక్టర్

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు, పోచంపల్లి మండల పరిధిలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు ధాన్యం కేంద్రాలను కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు, నూతన వారు మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు సమయంలో అధికారులు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు మరియు మజ్జిగ వంటి ఏర్పాట్లు చేయాలని ఇప్పటివరకు జిల్లాలో 372 సెంటర్లకు గాను దాదాపు 335 సెంటర్ల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనవని తెలియజేశారు.



## వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ



ఆలేరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త

వరంగల్ లో ఎల్కతుర్తిలో జరుగుతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 25వ రజతోత్సవ సభలో పాల్గొనేందుకు వస్తున్న పార్టీ శ్రేణులకు ఆదివారం ఆలేరు జాతీయ రహదారిలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నేత ఎండి యూసఫ్ ఆధ్వర్యంలో 10,000 వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కు మాజీ హోంమంత్రి మహమ్మద్ అలీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ మాట్లాడుతూ, "భారీ సంఖ్యలో ప్రజలు సభకు స్వచ్ఛంగా తరలివస్తున్నారు. ఎండాకాల వేడిలో కార్యకర్తల దాహం తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఎండి ఆజాం అలీ ఖాన్, ఎండి అలీ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 2002 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు విద్యార్థులతో ఉపాధ్యాయులు హెచ్ఎం యాదిరెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస చారి, మోహనా చారి, బాలగంగాధర్ రెడ్డి, సత్యం, వెంకటేశం,.విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు బచ్చ శ్రీశైలం, సంజీవరెడ్డి, శ్రీనివాస్, రమేష్ శ్రీనివాస్, రాములు, రాణి, స్వప్న విద్య, జయమ్మ, భాగ్య లక్ష్మి, బాల, లక్ష్మి, నాగరాజు, సుజాత, నరేందర్, రాజు, విట్టల్, పరిసరాములు, నరేష్ ,నరేందర్, శ్రీశైలం, మాధవి, శ్రీలత, రాములమ్మ, రజిత, రాణి, మహేందర్, ప్రమీల, కవిత, హేమలత, బాలమణి, సునీత, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




తుర్కపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ఉగ్రవాద దాడులు అమరులైన భారతీయులకు నివాళులర్పిస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి గ్రామం నుండి ప్రధాన చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఇజ్రాయిల్ జహంగీర్, ఖదీర్ మస్తాన్, చాంద్ పాషా, పాబుద్దీన్, ఇస్మాయిల్, పాదుల్లా, జహంగీర్, యూసుఫ్, ఇంతియాజ్, ఖలీల్, జమాల్, ఇమ్రాన్ ,ఆసిఫ్, మస్తాన్ బాబా, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

## మేడే ను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి

*మిర్యాలగూడ.ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

కార్మికుల ఐక్యత దినోత్సవం అయిన మే డే ను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించారని. ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. కార్మికుల హక్కులను చట్టాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా రూపొందించి చూస్తున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం ఇరువై వేలు వేతనం అమలు చేయాలని. అరులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. మేడే రోజున గ్రామ గ్రామాన వాడ వాడన కార్మిక జెండాలను ఎదురవేయాలని పిలుపునిచ్చారు. మే డే రోజు సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ ర్యాలీ ప్రదర్శనకు



కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, సత్యనారాయణ రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, హమాలి వర్కర్స్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, రొండి శ్రీనివాస్, నాయకులు రమణారెడ్డి, కోటిరెడ్డి,పాదూరి గోవర్ధనా,దేశిరం నాయక్, రాంరెడ్డి పిల్లుట్ల సైదులు, కోడి రెక్క మల్లయ్య, పాపిరెడ్డి, రాంచంద్రు,కృష్ణయ్య, రామారావు, వేణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల పొట్ట కొడుతున్న బినామీలు.

### కష్టం ఒక్కరిది... సొమ్ము మరొకరిది ...బ్రతుకు తెరువు ఒకరిది అమ్ముకోవడం మరొకరది...పందిలపల్లి గుడ్ షెడ్ లో పేట్రేగిపోతున్న బినామీల జోరు...

*చింతకాని ప్రభాతవార్త*

ఏప్రిల్ 27 ఎండకు ఎండి వానకు తడిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కలను ముక్కలుగా చేసుకొన్న గాని కనీసం ఇల్లు గడిచే పరిస్థితి లేదని ..ఖమ్మం స్వంతం హమాలీలు పనికి రాకుండా వేరే ప్రవేట్ కూలీలను బినామీలుగా పెట్టుకొని తమ పనుల్ని అమ్ముకొని యమ దర్జాగా ఎక్కువ కూలి పొందుతు మా స్థానికుల హమాలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన మండలంలోని పందిలపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో చోటుచేసుకుంది ....స్థానిక అమాలీలు తెలిపిన వివరాల్లోకి వెళితే మండలంలోని పందిళ్ళపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో నిత్యం వ్యాగాన్స్ ద్వారా రైల్వే నిలయంలో ఎరువులు ఇతర ధాన్యం ముడి సరుకులు ఎగుమతి చేసుకోవటం జరుగుతుంది ఇది గతంలో ఖమ్మం లో ఈ గుడ్ షెడ్డు ఉండేది ఇది కాస్త నూతనంగా పందిలపల్లి కి గుడ్ షెడ్డు ను కేంద్రం ఏర్పాటు చేశారు దీంతో ఇప్పటివరకు ఖమ్మంలో ఉన్నటువంటి కాస్త పందిలపల్లికి రావడంతో స్థానిక హమాలీలకు,స్థానికేతర్ల హామలిలకు మధ్య విభేదాలు భగ్గుమన్నాయి... దీంతో వివిధ రాజకీయ పార్టీలు ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పూర్తి స్థాయి లో జోక్యం చేసుకొని అట్టి పనిని స్థానికులకు స్థానికేతరులకు సరి సమానంగా పంచి ఆ విధంగా చేసుకోవాలని ఎటువంటి వివాదాలకు వెళ్లకూడదని సర్దుబాటు చేశారు కానీ అసలు కథ ఇప్పుడు మొదలైంది అన్నట్టు ఉంది.



## వక్స్ చట్టం వల్ల నిజమైన ముస్లిం పేదలకు అన్యాయం జరుగుతుంది

### రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చ శ్రీను

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వక్స్ బోర్డు చట్టం సవరణకు సంబంధించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చ శ్రీను అవగాహన సమావేశంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు వల్ల పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుందని 80!! వక్త భూములు ముస్లింల నాయకులు చేతిలో ఉన్నాయని వక్త చట్టం అడ్డం పెట్టుకొని ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు బాగుపడుతున్నారని అన్నారు. ఒక తెలంగాణలోనే వేలాది మంది ఉక్కు బాధితులు ఉన్నారని వోక్స్బుడు ముస్లింలకు వ్యతిరేకం కాదని అన్నారు పాలించిన కాంగ్రెస్ పార్టీ సంస్కారం కోల్పోయింది అన్నారు. మసీదులు, దేవాలయాల కమిటీలు వేరుఅని చారిటబుల్ ట్రస్టులు వేరు అని చారిటబుల్ ట్రస్టులలో ఏ మతం, ఏ కులం వారైనా ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా



మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్, భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, లోడి బద్రి, రాగటి మచ్చ గిరి, మెట్టు కృష్ణారెడ్డి, మండల నాయకులు సాయి రెడ్డి, చంద్రారెడ్డి, బూడిది నరసింహ, బబ్బురి శివలింగం, ఆకుల సత్తయ్య, గజ్జెల్లి మధు, స్వప్న,విస్ నరసింహారావు, కోరే లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, పసుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ భరోసా నిధులకు తప్పని నిరీక్షణలు

### పైలెట్ గ్రామాలకే నిధులు విడుదమిగిలిన గ్రామాల్లో జాబితాలకే పరిమితమైన ఆత్మీయ భరోసా

*భువనగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

:ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలుఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీపథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీభరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పుఇస్తామని ప్రకటించింది. పథకాన్ని ఆరంభించి 4 నెలలు గడుస్తున్నప్పటికీ పైలెట్ గ్రామాల కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకే తప్ప ఇతర గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జనవరి 21 నుంచి 24 వరకు 17 45 గ్రామపంచాయతీలో, 19 మున్సిపాలిటీలో ,427 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో 49222 దరఖాస్తులు అందాయి .అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 11151 ,నల్గొండ జిల్లాలో 15వేల 485 ,సూర్యాపేట జిల్లాలో 22186 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద దరఖాస్తులు లబ్ధిదారుల నుండి అధికారులకు అందాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా 10వేల 517 మంది లబ్ధిదారులను గుర్తించారు.అడ్డగూడూరు మండలంలో 419 ,ఆలేరు మండలంలో 549 ,ఆత్మకూరు మండలంలో 514, భువనగిరి మండలంలో 1028, బీబీనగర్ మండలంలో623 ,బొమ్మలరామరం మండలంలో 374, చౌటుప్పల్ మండలంలో 1056, గుండాల మండలంలో 544, తుర్కపల్లి మండలంలో 239 ,మోటకొండూరు మండలంలో 389 ,మోత్కూరు మండలంలో 347, నారాయణపురం మండలంలో 1105 ,పోచంపల్లి మండలంలో 477, రాజపేట మండల ంలో 700, రామన్నపేట మండలం లో 911, వలిగొండమండలంలో551 ,యాదగిరిగుట్ట మండలంలో 691 మంది చొప్పున 10,517 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అర్హులను గుర్తించారు. ఇందుకు గాను 6,31,02,000రూపాయలు రైతు కూలీలకు పంపిణీ చేయాల్సి ఉన్నట్లు అధికారుల గణాంకాల వెల్లడిస్తున్నాయి.202324లో ఇరవై రోజులపాటు ఉపాధిహామీ పథకంద్వారా కూలీ చేసిన వారిని గుర్తించారు. ఇందులోఎలాంటి పట్టా భూములు లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప జేయనున్నారు. జనవరి 24, 25 తేదీల్లోనిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకంలో పేర్లు రాని రైతు కూలీలు తాము 20 రోజులకుపైగా ఉపాధిహామీ పనులను నిర్వహించా మని ,మాకుఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప జేయాలని అనేక మంది రైతు కూలీలు దరఖాస్తు చేసుకు న్నారు. పైలట్ ప్రాజెక్టు కింఎంపిక చేసిన 17 గ్రామాలో ఆత్మీయ భరోసా కింద అడ్డగూడూరు మండ్నలలో 17 ,ఆలేరు మండలంలో 44 ,ఆత్మకూరు మండలంలో 22 ,భువనగిరి మండలంలో 30, బీ బీనగర్ మండలంలో 27, బొమ్మలరామ్నార మండలంలో 4 ,చౌటుప్పల్ మండలంలో 21 ,గుండాల మండలంలో ఒకటి, తుర్కపల్లి మండలంలో ఒకటి, మోటకొండూరు మండలంలో 11 ,మోత్కూరు మండలంలో 29, నారాయణపురం మండలంలో 43 ,పోచంపల్లి మండలంలో 20 ,రాజాపేట మండలంలో 17 ,రామన్నపేట మండలంలో 15 ,వలిగొండ మండలంలో ఐదు ,యాదగిరిగుట్ట మండలంలో 28 చొప్పున జిల్లాలో మొత్తం 335 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు మంజూరి అయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద విడుదల చేయాల్సిన నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేసేందుకు అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మండే ఎండల్లో సైతం ఉచిత వైద్య సేవలు

### డాక్టర్ చావా రాజ్ కుమార్

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*

మండే ఎండల్లో సైతం లెక్కచేయకుండా మండలంలోని మొరిపిరాల గ్రామానికి వెళ్లి 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చేశామని డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. గత 10 సంవత్సరాలుగా పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ శ్రీ ఆర్ కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 119వ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం మండలంలోని మొరిపిరాల గ్రామంలో నిర్వహించారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని, సేవ దృక్పథం కలిగి ఉన్న డాక్టర్ చావా రాజ్ కుమార్ ని మాజీ గ్రామ సర్పంచ్ లు సామ తిరుమలరెడ్డి, బద్దం కల్పనా వెంకటరెడ్డి లు అభినందించారు. పేద ప్రజలకు దీర్ఘకాలిక ఉన్న వైద్య సమస్యలకు చక్కటి పరిష్కారాన్ని అందించినందుకు తమ గ్రామం ప్రజల తరపున డాక్టర్ చావా రాజ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ...చాలా మంది పేద ప్రజలు వారికి ఉన్న సమస్యలు గురించి అవగాహన లేక చిన్నగా ఉన్నప్పుడే వాటికి సరైన సమయంలో ట్రీట్మెంట్ అందించక అవి ముదిరి ముదిరి విపరీతమైన సమస్యలుగా మారి వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. అటువంటి





నష్టాలు కుటుంబాలలో జరగకుండా ఉండేందుకే సమయం ప్రయత్నం అని గ్రామాలలో ఉన్న పేద ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని తమ ఈ ప్రయత్నం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను






స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# భారతీయ జనతాపార్టీ ములుగు జిల్లా కేంద్రంలో మన్ కీ బాత్ కార్యక్రమం

వీక్షణ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం

**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నరేంద్రమోడీ దేశ ప్రజలను ప్రాంతాలను, గొప్ప వ్యక్తుల గురించి భారతదేశ సంస్కృతి లను గుర్తించి ప్రతి నెలా చివరి ఆదివారం ప్రజలను ఉద్దేశించి మన్ కీ బాత్ కార్యక్రమం చేపట్టుడు మంచి కార్యక్రమం అని ఈ నెల 121 ఎపిసోడ్ లో కూడా అనేక ప్రముఖ వ్యక్తులు, ప్రకృతి కొరకు అనేక విషయాలు మాట్లాడుతూ,వేసవిలో చెట్ల నీడ చల్లదనాన్ని ఇస్తుంది. ఇది మనందరికీ తెలుసానికానీ గత కొద్ది రోజులలో దీనితో ముడిపడిన మరొక విషయం నా దృష్టిని ఆకర్షించిందనీ ప్రధాని మోదీ తెలిపారు. నేను మీ అందరినీ కోరేది ఏమిటంటే, భూమి ఆరోగ్యాన్ని కాపాడడానికి, వాతావారణ మార్పుల సవాళ్ళను ఎదుర్కోవ డానికి, మీ పిల్లల భవిష్యత్తుని సురక్షి తం చేయడానికి చెట్లను తప్పక నాటాలని,ఎక్ పేడ్ మా కే నామ్/అమ్మ పేరుతో ఒక చెట్టు అని ప్రధాని మోదీ అన్నారు.గుజరాత్ లోని అహ్మదాబాద్ నగరంలో గత కొద్ది



ఏళ్ళుగా డెబ్బై లక్షలకు పైగా చెట్లను నాటడం జరిగింది.!!!ఈ చెట్లు అహ్మదాబాద్ లోని గ్రీన్ ఏరియానుబాగా పెంచాయనీ అన్నారు. ఏప్రిల్ 26వ తేదిన మనం 1857లో జరిగిన విప్లవం తాలుకు గొప్ప వీరుడు "బాబు వీర్ కువర్ సింహ్ పుణ్య తిథి కూడా జరుపుకున్నామనీ తెలిపారు.బిహార్ కు చెందిన ఈ విప్లవవీరుడి వల్ల యావత్ దేశానికి ప్రేరణ లభిస్తుందనీ ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి సూర్య దేవర విశ్వనాథ్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు,ఏరువ పాపిరెడ్డి

# కాసిందేవి పేట నుండి భారీగా తరలిన టిఆర్ఎస్ కార్యకర్తలు

*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*



భారత రాష్ట్ర సమితి 25వ వసంతాల రజతోత్సవ కార్యక్రమానికి వరంగల్ సభ ఎలకతుర్తిలోని జరుగుతున్న టువంటి భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు.. ప్రకటించినటువంటి ఈ సభకు ప్రతి పల్లె నుండి భారీగా కార్యకర్తలు ఈ సభకు విజయవంతం చేయడానికి కార్యకర్తలు పాల్గొనాలని ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి మరియు ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ్ నరసింహా రావు మరియు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆదేశానుసారంగా కాసిం దేవి పేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ బీ ఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవరనేనిస్వామి రావు మరియు రామయ్య పల్లె గ్రామం కార్యకర్తలు రాంనగర్ తండా కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# బి ఆర్ఎస్ సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరుగుతున్న బిఆర్ఎస్ ఆవిర్భావ రజదోత్సవ బహిరంగ సభకు హుజూ ర్ నగర్ పట్టణం టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరా వు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల జెండా ఆవిష్కరణలు చేశా రు. అందులో భాగంగా పట్టణంలోని ఆరో వార్డులో జెండా ఆవిష్కరణ జరిపారు. అనంతరం పట్టణం లో పాత బస్ స్టాండ్ నుంచి ఇందిరా చౌక్ వరకు పార్టీ నాయకులు ర్యాలీ నిర్వ హించారు ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ ఉద్యమం సమయంలో గడప గడపకు తాకినా బిఆర్ఎస్ పార్టీ 24 సంవత్స రాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్స రము లోకి అడుగు పెడుతుం డడంతో ప్రజల్లో సంబరాలు మిన్నంటుతున్నా యని అన్నారు. తెలంగా ణ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యం కాబో యే సీఎం కేసీఆర్ నే అని అన్నారు ఈ కార్యక్ర మం లో బీఆర్ఎస్ నాయకులు పంగ నరసింహారావు, పిల్లలమర్రి వెంకన్న, చింతకాయల నాగరాజు, అమరోజి నాగరాజు, మామిడి మంగమ్మ, ఆతుకూరి ఎంకమ్మ, బూర నాగ మణి, ఆతుకూరి లావణ్య, తదితరు లు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ



*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*

మల్లంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ25 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు చీదర సంతోష్ మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ జిల్లా నాయకులు నా రోజు హరినాథ్ శ్రీనివాసరెడ్డి యువజన నాయకులు చోటు మమ్మద్ రేణిగుంట్ల సురేష్, మొర్రి రాజుయాదవ్, ఏం పెల్లి శంకర్, బొమ్మ కంటి రమేష్, రాజయ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన కాకులమర్రి



*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోనీ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమ్మరి లక్ష్ మ్ణరావు గులాబీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, ములుగు మాది జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ పో రిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం అమరులకు నివాళులు,



*నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 27*

జమూన కశ్మీర్‌లోని పహల్గాంలో మతం పిచ్చి పట్టిన ఉగ్రమూకల దాడులలో ప్రాణాలు కోల్పోయి అమరులైన వారందరికీ నార్కట్‌పల్లి మండల, పట్టణ,యువజన,మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో కొవ్వోత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు.బాధిత కుటుంబాలకు సంగీభావం తెలిపారు.ఉగ్రమూకల దాడులను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రాణాలు కోల్పోయిన వారికి జోహార్లు పలికారు.పిరికిపందల చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని నాయకులు అన్నారు.ఏ మతం అయినా ఇతర మతాలను గౌరవించాలని బోధించిం కానీ వారిని ద్వేషించమనలేదని, మతాలకు పుట్టిన వాళ్ళలా కాకుండా మానవత్వానికి పుట్టిన మనుషుల్లా ప్రవర్తించాలని కోరారు.ఇక మీదటయినా మతంపై గాని, జాతిపై గాని దాడులు జరిపితే జాతి మొత్తం ఏకమవుతుందని అన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అన్ని శాఖల నాయకులు , ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్న ప్రసాద వితరణ



*నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 27*

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద నిత్యం భక్తులకు సేవలందిస్తున్న శ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్య వైశ్య నిత్యాన్నదానం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం వారు ప్రతి నెల నిర్వహించే విధంగా ఆదివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి చలువ పందిళ్ళు వేసి త్రాగు నీరు, కడుపునిండా అన్న కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా అందరికీ ఏర్పాటు చేశారు.భక్తులు ఈ కార్యక్రమానినఇ తమ వంతు సహాయ సహకారాలను కూడా అందించే అవకాశం ట్రస్ట్ వారు కల్పించారు.దాతలు తమ ఉదార దాతృత్వంతో కార్యక్రమానికి తోడ్పాటు అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో రంగ శేఖర్, మీల సోమవయ్య,సిబ్బంది,దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.